3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 24 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 327/ పేజీలు : 8 / వెల : రూ.5/-



సత్య ప్రమాణాలకు నెలవు తరిగొండ ఆలయం..



## పవన్ కళ్యాణ్ పర్యటనలో
# అపశృతి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో పర్యటిస్తున్నారు. పంచాయతీ రాజ్ శాఖ నిధులతో కంకిపాడు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. పవన్ కళ్యాణ్ ఈ పర్యటనలో ఉండగానే అక్కడ ఒక అపశృతి చోటుచేసుకుంది. పవన్ కళ్యాణ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు గొడవర్రు గ్రామానికి వచ్చిన ఓ బాలిక అక్కడి రద్దీ తట్టుకోలేక స్పృహ కోల్పోయారు

2

## ఇది కదా గుడ్‌న్యూస్ అంటే.. క్రిస్మస్‌కు
# భారీగా సెలవులు..!!

తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులకు సూపర్ గుడ్ న్యూస్. క్రిస్మస్ పండుగకు భారీగా సెలవులు లభించనున్నాయి. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని రోజులు పబ్లిక్ హాలీడేలు ప్రకటించాయి.? ప్రైవేటు స్కూల్స్ ఎన్ని రోజులు ఇస్తాయి.? అనేది ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా మరి.?



## తీరానికి సమీపంలో అల్పపీడనం..
# ఆకాశం మేఘావృతం!!

పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడి తీరానికి సమీపంలోనే ఉంది

- తీరం వద్దే ఉండటం వల్ల ఆకాశం మేఘావృతమై ఉన్నట్లు తెలిపింది
- మరో రెండు రోజులపాటు ఇదే వాతావరణం కొనసాగుతుంది
- 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముంది
- విశాఖ పోర్టులో మూడో నెంబర్ సాధారణ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది
- గురువారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు
- అల్పపీడన ప్రభావంతో సోమవారం నుంచి గురువారం వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో
- తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి
- ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈ నెల 16న అల్పపీడనం ఏర్పడింది
- రెండు రోజులకు తీవ్ర అల్పపీడనంగా బలపడి ఏపీ తీరం వైపు వచ్చింది
- మరో రెండు రోజులకు వాయుగుండంగా మారింది. తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది
- దాదాపు వారం రోజులుగా అల్పపీడనం ప్రయాణం సాగిస్తోంది
- ప్రస్తుతం వాటి ప్రభావం తగ్గడంతో మళ్లీ దిశ మార్చుకుందని అంటున్నారు

2

**విశాఖపట్నం:** పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడి తీరానికి సమీపంలోనే ఉందని విశాఖ తుపాను హెచ్చరికల



కేంద్రం వెల్లడించింది. తీరం వద్దే ఉండటం వల్ల ఆకాశం మేఘావృతమై ఉన్నట్లు తెలిపింది. మరో రెండు రోజులపాటు ఇదే వాతావరణం కొనసాగుతుందని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని పేర్కొంది. విశాఖ పోర్టులో మూడో నెంబర్ సాధారణ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గురువారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. అల్పపీడన ప్రభావంతో సోమవారం నుంచి గురువారం వరకు

## 5, 8 తరగతి విద్యార్థులకు
## 'నో డిటెన్షన్ విధానం'
# రద్దు చేసిన కేంద్రం

పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది..

- వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతుల్లో చదవాలి
- ఈ నిర్ణయం కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుంది
- రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయి
- ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు...
- ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే.. సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాలి
- ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు
- సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది
- ఎలిమెంటరీ విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది
- ఇప్పటికే 16 రాష్ట్రాలు, ఢిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు
- ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేశాయి

2

**ఢిల్లీ:** దేశంలో పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 5, 8 తరగతుల విద్యార్థులకు 'నో డిటెన్షన్ విధానం' రద్దు చేసింది. దీంతో ఇకపై వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతుల్లో చదవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని స్పష్టం చేసింది. విద్యాహక్కు చట్టానికి 2019 మార్చిలో చేసిన సవరణ ప్రకారం దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు



తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థి పైతరగతులకు ప్రమోట్



## మోహన్ బాబుకు
# చుక్కెదురు..!

బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు.. నెక్స్ట్ ఏంటి..?

మీడియాపై దాడి, హత్యాయత్నం కేసులో నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురైంది. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం మోహన్‌బాబు మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.. బెయిల్ పిటీషన్ ను కొట్టివేయడంతో మోహన్ బాబు బుధవారం పోలీసుల విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని చెబుతున్నారు.

మీడియాపై దాడి, హత్యాయత్నం కేసులో నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురైంది. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం మోహన్‌బాబు మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.. దీనిపై ధర్మాసనం సోమవారం విచారించింది. మోహన్‌బాబు ఇండియాలోనే ఉన్నట్టు అఫిడవిట్ దాఖలు చేశారు.. తన మనవరాలిని చూసేందుకు దుబాయ్ వెళ్లి తిరుపతి వచ్చినట్టు అఫిడవిట్‌లో మోహన్ బాబు పేర్కొన్నారు. మోహన్‌బాబు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆయన తరుపు లాయర్ వాదనలు వినిపించారు.. కాగా.. దీనిపై హైకోర్టు న్యాయమూర్తి స్పందిస్తూ.. మోహన్‌బాబు మెడికల్ రిపోర్ట్ చూపించాలని

..2వ పేజీలో

## నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు...
# 34 శాతం రిజర్వేషన్లు!!

స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పరమైన పోరాటం చేయాలి

- బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చలు..
- బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి
- పింఛన్లు తొలగించడం లేదని.. ఇందుకు సంబంధించిన తనిఖీలు జరుగుతున్నాయని సీఎం స్పష్టం
- స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**హైదరాబాద్:** స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పరమైన పోరాటం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. పింఛన్లు తొలగించడం లేదని.. ఇందుకు సంబంధించిన తనిఖీలు జరుగుతున్నాయని సీఎం స్పష్టం చేశారు. స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు.



కబ్జా చేస్తే తాట తీస్తాం...
వారికి చంద్రబాబు హెచ్చరికలు

ఇకపై ఎవరైనా సెంటు భూమి కబ్జా చేసినా సరే వారి తాట తీస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ల్యాండ్ గ్రాబర్స్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఇతరుల భూములు కబ్జాలు చేయడం, మోసాలకు పాల్పడటం, బెదిరింపులకు దిగడం చేస్తే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. కృష్ణా జిల్లా ఈడ్పుగల్లులో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తప్పుడు సర్వేలు జరిగాయని భారీ సంఖ్యలో జనం ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులు అన్నింటిపై విచారణ చేపట్టి సమస్యలు పరిష్కరిస్తాం అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. అందుకే ఇకపై ఎవ్వరూ ఇతరుల భూములు కబ్జా చేయకుండా కొత్త చట్టం తీసుకొచ్చామని చెబుతూ ఆయన ఈ హెచ్చరికలు చేశారు.

సూర్య



## 5, 8 తరగతి విద్యార్థులకు...

# 'నో డిటెన్షన్ విధానం' రద్దు చేసిన కేంద్రం

**(మొదటిపేజి తరువాయి)** కావడంలో విఫలమైతే.. మళ్లీ పరీక్ష రాసేందుకు కొంత సమయం ఇస్తారు. ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే.. సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ఎలిమెంటరీ విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశం గనక ఈ విషయంలో ఆయా



రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చని.. ఇప్పటికే 16 రాష్ట్రాలు, ఢిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేశాయని సదరు అధికారి పేర్కొన్నారు. హరియాణా, పుదుచ్చేరి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. మిగతా రాష్ట్రాలు మాత్రం ఈ విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు అధికారి తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్రం డిటెన్షన్ విధానం (వార్షిక పరీక్షల్లో ఫెయిలైతే తిరిగి అదే తరగతిలో చదివేలా చేయడం)పై గతంలో రాష్ట్రాల నుంచి అభిప్రాయాలను కోరింది. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. ఇక్కడ 'నో డిటెన్షన్ విధానం' కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## తీరానికి సమీపంలో అల్పపీడనం..

# ఆకాశం మేఘావృతం

**(మొదటిపేజి తరువాయి)** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈ నెల 16న అల్పపీడనం ఏర్పడింది. తర్వాత వాయుగుం డంగా బలపడి, తమిళనాడు తీరానికి దగ్గరగా వెళ్లొచ్చని నిపుణులు భావించారు. తర్వాత రెండు రోజులకు తీవ్ర అల్పపీడనంగా బలపడి ఏపీ తీరం వైపు వచ్చింది. మరో రెండు రోజులకు వాయుగుండంగా మారింది. శనివారం తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది. దాదాపు వారం రోజులుగా అల్పపీడనం ప్రయాణం సాగిస్తోంది. ఉత్తర భారతం నుంచి వీచే పశ్చిమ గాలుల ప్రభావంతో వాయుగుండం ఉత్తర కోస్తా (ఏపీ) తీరం వెంబడి ప్రయాణించిందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం వాటి ప్రభావం తగ్గడంతో మళ్లీ దిశ మార్చుకుందని అంటున్నారు. దీని ప్రభావంతో దాదాపు అయిదు రోజులుగా మత్స్యకారుల పడవలు ఒడ్డుకే పరిమితమయ్యాయి.

# మోహన్ బాబుకు చుక్కెదురు..!

**(మొదటిపేజి తరువాయి)** కోరారు. కాగా.. మోహన్ బాబు దాడిలో గాయపడిన జర్నలిస్ట్ రంజిత్ స్టేట్‌మెంట్‌ను జీపీ కోర్టుకు సమర్పించారు.. వాదనల అనంతరం బెయిల్



పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. జల్‌పల్లిలోని ఇంట్లోకి తనను రానివ్వలేదంటూ మంచు మనోజ్ మీడియాను తీసుకుని ఆ ఇంటి దగ్గరికి వెళ్లారు. ఈ క్రమంలో ఆవేశంగా వచ్చిన మోహన్‌బాబు..తన స్పందన తీసుకోవడానికి ప్రయత్నించిన టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో మోహన్‌బాబుపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం మోహన్‌బాబు విజ్ఞప్తిని తోసిపుచ్చింది. మరోవైపు మోహన్‌బాబు, మనోజ్ వివాదంలో ఇప్పటికే పోలీసులు 3 FIRలు నమోదు చేశారు. ఇక జర్నలిస్టుపై దాడి కేసులో సినీనటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేశామని చట్ట ప్రకారం ఆయనపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.. తెలంగాణ డీజీపీ జితేందర్. జల్‌పల్లిలో మీడియాపై దాడి, హత్యాయత్నం కేసులో మోహన్‌బాబు ఇప్పటికింకా ఎంక్వయిరీ ఫ్రేమ్‌లోకి రాలేదు. డిసెంబర్ 24వ తేదీ వరకు ఆయనకు టైముంది. ఈ క్రమంలోనే హైకోర్టు బెయిల్ పిటిషన్ ను కొట్టివేయడంతో మోహన్ బాబు బుధవారం పోలీసుల విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని చెబుతున్నారు.

# ఏపీకి అల్పపీడన ముప్పు తప్పింది

**ఏపీకి అల్పపీడన ముప్పు తప్పింది. కానీ వర్ష ప్రభావం మాత్రం పూర్తిగా పోలేదు. వచ్చే 3 రోజులు రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు ఎలా ఉండనున్నాయి.? అనే విషయాలను అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. మరి ఏయే ప్రాంతాల్లో వర్షాలు పడతాయో ఇప్పుడు తెలుసుకుందామా..**

నిన్నటి పశ్చిమ మధ్య బంగాళాఖాతం, పరిసర నైరుతి బంగాళాఖాత ప్రాంతమైన ఉత్తర తమిళనాడు & దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో బాగా గుర్తించబడిన అల్పపీడనం పశ్చిమ



నైరుతి దిశగా కదిలి డిసెంబర్ 23, 2024, 08.30 గంటలకు నైరుతి బంగాళాఖాతం, పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్ర తీరంలో కొనసాగుతూ, దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఇది పశ్చిమ-నైరుతి దిశగా కదిలి డిసెంబర్ 24 నాటికి, ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు సమీపంలో ఉన్న నైరుతి బంగాళాఖాతంలోనే కొనసాగే అవకాశం ఉంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఇలా ఉన్నాయి.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :- ఈరోజు, రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :- ఈరోజు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**రాయలసీమ:- ఈరోజు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది

## ఇది కదా గుడ్‌న్యూస్ అంటే.. క్రిస్మస్‌కు

# భారీగా సెలవులు..!!

**తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులకు సూపర్ గుడ్ న్యూస్. క్రిస్మస్ పండుగకు భారీగా సెలవులు లభించనున్నాయి. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని రోజులు పబ్లిక్ హాలీడేలు ప్రకటించాయి.? ప్రైవేటు స్కూల్స్ ఎన్ని రోజులు ఇస్తాయి.? అనేది ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా మరి.?**

క్రిస్మస్ పండుగ వచ్చేసింది. మళ్లీ విద్యార్థులకు సెలవులు తెచ్చేసింది. తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులకు ఈసారి భారీగానే క్రిస్మస్ సెలవులు ఉండనున్నాయి. తెలంగాణలోని ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం.. క్రిస్మస్ పండుగకు డిసెంబర్ 25, 26న పబ్లిక్ హాలీడేస్ ఉన్నాయి. ఈ రెండు రోజులు అటు రాష్ట్రంలోని స్కూల్స్, ప్రభుత్వ ఆఫీసులకు సెలవులు ఉంటాయి. ఇక 24న ఆప్షనల్ హాలీడే ఉండటంతో కొన్ని స్కూళ్లు ఆ రోజున కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. మరోవైపు ఏపీలో డిసెంబర్ 25న మాత్రమే పబ్లిక్ హాలీడే కాగా.. డిసెంబర్ 24, 26 తేదీల్లో ఆప్షనల్ హాలీడేస్ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. కొన్ని ప్రైవేటు పాఠశాలలు,



క్యాథలిక్ స్కూల్స్ విద్యార్థులకు క్రిస్మస్ పండుగ అనుగుణంగా సెలవులను మరింత పొడిగించవచ్చు. ఈ సెలవులు డిసెంబర్ 24 నుంచి డిసెంబర్ 29 వరకు లేదా జనవరి 1 వరకు ఉండే అవకాశం ఉంది. ఈ మేరకు ఆయా స్కూల్స్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్‌ల రూపంలో పంపిస్తున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 సంవత్సరం క్యాలెండర్‌లో మొత్తం 27 సాధారణ సెలవులు, 23 ఆప్షనల్ సెలవులు ఉన్న సంగతి తెలిసిందే.

## తెలంగాణలో ఇక ఈ బ్యాంక్ కనిపించదు..

ఇదివరకే 3 దశలుగా ఈ విలీన ప్రక్రియ జరగ్గా.. ఇప్పుడు నాలుగో విడత మొదలుపెట్టింది. 2025, జనవరి 1 నుంచే ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి రానుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా మొత్తం 5 గ్రామీణ బ్యాంకులు ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇవి కూడా విలీనం కానున్నాయి. పెద్ద బ్యాంకులో విలీనం అవుతాయని చెప్పొచ్చు. తాజాగా ఈ విలీనానికి సంబంధించి.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు కీలక ప్రకటన చేసింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ సహా.. తన ట్విట్టర్ హ్యాండిల్లోనూ ఇంపార్టెంట్ పబ్లిక్ నోటీస్, ముఖ్య గమనిక అంటూ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు .. రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవలు అందిస్తుండగా.. ఇక కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కానుంది.

## ఘనంగా కన్న కూతురిలా గోవుకి సీమంతం..

**అసలు విషయం తెలిస్తే శభాష్ అనకుండా ఉండలేరు..!**

**సోషల్ మీడియా పుణ్యమా అని ఏ విషయం జరిగిన క్షణాల్లో తెలుస్తూ ఉంటుంది. మనం చూసే కొన్ని ఘటనలు మనకు నవ్వు తెప్పిస్తుంటే మరికొన్ని మాత్రం మనను ఆశ్చర్యానికి గురిచేస్తాయి. ఇంకా కొన్ని సంఘటనలు చూస్తే ముక్కున వేలేసుకునేలా ఉంటాయి. అలాంటి ఘటనే ఒక్కటి తాజాగా ఖమ్మం జిల్లాలో జరిగింది.**

మహిళలకు సీమంతం చేస్తూ ఉండడం మనం చూసి ఉంటాం..కానీ మీరు ఎప్పుడైనా గోవులు, ఇతర పెంపుడు జంతువులకు సీమంతం చేయడం చూసి ఉంటారా? తమ ఇళ్ళల్లో ప్రేమగా పెంచుకుంటున్న పెంపుడు కుక్కలు, పిల్లులకు సీమంతాలు చేస్తున్నారు. గోవుకు సీమంతం చేసి గోవధను నిర్మూలించాలంటున్నారు మహిళలు..ఈ ఘటన ఎక్కడ జరిగిందో తెలుసా? ఖమ్మం జిల్లా



సత్తుపల్లి పట్టణ శివారులోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో గోమాతకు ఘనంగా సీమంతం చేశారు. ధనుర్మాసంలో సీమంతం చేస్తే మంచి జరుగుతుందన్న నమ్మకంతో హిందువుల్లో ఉంటుంది. గోవును పూజిస్తే లక్ష్మి దేవి కటాక్షం కలుగుతుందని నమ్ముతారు. కొందరు మహిళలు గోవుకు కొత్త వస్త్రాలను సమర్పించి, గోమాత ఆరోగ్యాన్ని, జన్మించబోయే బిడ్డకు దీర్ఘాయుష్షు కోరుకుంటూ చెక్క శనగలు, కందులు, బెల్లం, ఉలవలు, సాయ పప్పు, గోధుమ పిండి, అరటి పండు, కూరగాయలు, పూలు, రకరకాల పండ్లు నైవేద్యంగా సమర్పించి సీమంతం వేడుకను కనుల విందుగా చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు. హిందువులు గోమాతకు పవిత్రంగా భావించి పూజలు నిర్వహిస్తారు..పలు ఆలయాల్లో గో శాల లు ఏర్పాటు చేసి..వాటి సంరక్షణ చేపడతారు..పవిత్రంగా పూజలు నిర్వహిస్తారు..తెలుగు వారి అతిపెద్ద పండుగల్లో ఒకటి సంక్రాంతి.. ఈ పండుగకు తమ ఇండ్ల ముందు గొబ్బెమ్మలు, రంగు రంగుల ముగ్గులతో అలంకరించుకుంటారు. ఢూ డూ బసవన్నలు ఆటలతో సందడి నెలకొంటుంది. ఈ పండుగకు గోవులకు ఘనంగా పూజలు చేస్తారు. అయితే కొందరు గోవులను అక్రమంగా రవాణా చేసి గో-వధకు పాల్పడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల గోవులకు రక్షణ లేకుండా పోయిందని, వాటి సంరక్షణ చూసే వారు లేక ఆకలితో అలమటిస్తూ ఉన్నాయని..ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరుతున్నారు.


## సత్య ప్రమాణాలకు నెలవు

# తరిగొండ ఆలయం..

**శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి బంగారు కిరీటం విరాళం**

**అన్నమయ్య జిల్లాలోని ప్రముఖ ఆలయం తరిగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం. సత్య ప్రమాణాలకు నెలవుగా ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయం తిరుపతికి 110 కిలోమీటర్ల దూరంలో వాల్మీకిపురం సమీపంలో ఉంది. తాజాగా ఈ స్వామివారికి చెన్నైకి చెందిన భక్తులు భూరి భారీ విరాళం అందించారు.**

అన్నమయ్య జిల్లాలోని ప్రముఖ ఆలయం తరిగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలోని స్వామివారికి చెన్నైకి చెందిన భక్తులు బంగారు కిరీటాన్ని విరాళంగా అందించారు. వసంత లక్ష్మి, ఆమె కుమార్తె శ్రీమతి మాధవి, అల్లుడు శ్రీ మనోహర్ లు



341 గ్రాముల బంగారు కిరీటాన్ని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి కానుకగా సమర్పించారు. ఈ కిరీటం విలువ సుమారు రూ.27 లక్షలు ఉంటుందని తెలుస్తోంది. స్వామివారి దర్శనాంతరం దాతలకు పండితులు వేదశీర్వచనం చేశారు. ఆలయ సూపరింటెండెంట్ ముని బాల కుమార్, ఆలయ ఇన్స్పెక్టర్ డి కృష్ణమూర్తి, అసిస్టెంట్ నాగరాజు, ఆలయ అర్చకులు గోపాల భట్టార్, కృష్ణ ప్రసాద్ భట్టార్, గోకుల్, అనిల్ కుమార్ దాతల నుంచి ఈ బంగారు కిరీటాన్ని స్వీకరించారు.

**ఆలయ చరిత్ర..** రాయలసీమలో కాణిపాక వినాయక ఆలయం తర్వాత ప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన ఆలయం తరిగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం. ఈ ఆలయంలోని లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాన్ని ధుర్వస మహర్షి ప్రతిష్టించాడని పురాణాల కథనం. తన శక్తులను ఉపయోగించి ఇక్కడ ధర్మ పీఠాన్ని కూడా స్థాపించాడు. అందుకనే ఇక్కడ చేసే సత్య ప్రమాణాలకు అత్యంత విలువ ఉంటుంది. ఎవరైనా సరే ఆలయంలో నిద్ర చేస్తే.. అది వారి కుటుంబంతో పాటు వారి వంశంలోని తరతరాలను ప్రభావితం చేస్తుందని భక్తుల నమ్మకం. తరిగొండ పేరు ప్రఖ్యాతిగాంచిన ఈ గ్రామం.. తిరుమల క్షేత్రంలో వెలసిన వేంకటేశ్వర స్వామిపై రచనలు చేసిన విప్లవ సాధువు, కవయిత్రి తరిగొండ వెంగమాంబ జన్మించిన స్థలం.

## చోరీ కేసుల కోసం లాయర్‌ని పెట్టుకున్న దొంగ..

**ఇంటికెళ్తూ లాయర్ బైక్‌నే ఎత్తుకెళ్లాడు!**

**నెల్లూరు :** ఓ కేటుగాడు అన్నం పెట్టిన చేతికే సున్నం పెట్టాడని చూశాడు. కష్టపడకుండా డబ్బులు సంపాదించాలనుకున్నాడు ఓ కేటుగాడు. ఇలా బైక్‌ల దొంగతనంలో రాటు తేలిపోయాడు. కొట్టేసిన బైకులను ఏంచక్కా అమ్మేసి జల్సాలు చేసుకునే వాడు. మనోడి ట్యాలెంట్ ఏ రేంజ్‌లో ఉండేదంటే.. చివరాకరికి సీసీటీవీలకు కూడా దొరకలేదు. కన్ను పడిందంటే చాలు.. తాళాలు వేసినా.. వేయకపోయినా చిటికెలో బైక్‌లను మాయం చేసేస్తాడు. అయితే ఈ మహామాయగాడి యవ్వారం ఓ చిన్న తప్పుతో బట్టబయలైంది. తన చోరీ కేసులు చూసుకుని అరెస్టైనప్పుడల్లా జైలు నుంచి బయటకు తీసుకొస్తాడు కదాని ఓ లాయర్ని పురమాయించుకున్నాడు. కానీ చివరకు అదే లాయర్ అతగాడిని కటకటాల వెనకవేశాడు. ఈ వింత చోరీ శిఖామణి కేసు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే.. నెల్లూరుకు చెందిన నిందితుడు.. తన చోరీ కేసులు వాదించేందుకు కావలిలో ఓ లాయర్‌ని సంప్రదించాడు. మొత్తం అన్ని వివరాలు పూసగుచ్చినట్లు చెప్పి, కేసు వాయిదాలకు తిరగసాగాడు. ఇటీవల ఓ కేసు వాయిదా విషయమై వచ్చిన నిందితుడు లాయరుతో మాట్లాడి.. ఆయనకు ఫీజు కూడా చెల్లించాడు. తిరిగి ఇంటికెళ్తూ.. జేబులు చూసుకుంటే నిల్. దీంతో చోరీ కేసులు వాదించేందుకు పురమాయించిన లాయిర్‌కే ఎసరు పెట్టాడు. తన లాయర్ బైక్‌నే సైలెంట్‌గా కొట్టేసి.. అక్కడి నుంచి చక్కాపోయాడు. ఆనక తన బైక్ మిస్సైన విషయం తెలుసుకున్న లాయర్.. కావలి టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. లాయర్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. బైక్ చోరీ చేసిన దొంగను అరెస్ట్ చేశారు.

### శిరిడి సాయిబాబా దేవాలయంలో అయ్యప్ప స్వాములకు

# ప్రతిరోజు అన్నదానం

**పామిడి డిసెంబర్ 23 సూర్య న్యూస్** పట్టణంలో పెన్నా నది ఒడ్డున ఉన్నటువంటి శిరిడి సాయిబాబా దేవాలయము నందు సోమవారం మాల ధరించిన స్వాములకు ప్రతిరోజు



అన్నదానం కార్యక్రమం ఉంటుందని అన్నదాన సేవా సమితి కమిటీ సభ్యులు తెలియజేశారు అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతిరోజు అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు భవాని మాల ధరించిన వారికి ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామన్నారు జనవరి 14,వ తారికు వారకు అన్నదానం ఏర్పాటు చేయడమైనది. ఈ అవకాశాన్ని మాల ధరించిన స్వాములందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కార్పెంటర్ ఈశ్వరయ్య, ఉప్పర రామాంజనేయులు,సుబ్బు ,రామకృష్ణ, పోతులూరి ఆచారి, వెంకట,నవిన్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గుంతల రోడ్డు ప్రయాణం

# భయం భయం..!



**తొండూరు డిసెంబర్ 23 సూర్య న్యూస్** పులివెందుల నియోజకవర్గం పరిధిలోని గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు కురవడం వల్ల రోడ్డు అడుగడుగునా గుంతలు పడడంతో వాహనదారులు వెళ్లాలంటే, చుక్కలు కనిపిస్తు న్నాయి, ఇనగలూరు నుండి తొండూరుకు వెళ్లే మార్గమధ్యలో రోడ్డు గుంతల మయంగా మారింది దీంతో అటు పోయే వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే, భయం భయంగా, వెళ్లాల్సివస్తుంది. పులివెందుల, ముద్దనూరు ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఈ రోడ్డు మీదుగా ఎక్కువ మొత్తంలో వాహనాలు రాకపోగలు సాగుతుంటాయి కొంచెం ఆ జాగ్రత్తగా ఉంటే చాలు ప్రమాదానికి గురికావాల్సిందే, ఈ రోడ్డుపై పెద్ద పెద్ద, గుంతలు పడం వల్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారుల స్పందించి వెంటనే రహదారిని బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

### సౌత్ జోన్ ఖో ఖో పోటీలకు

# బి.పవిత్ర ఎంపిక



**గుంతకల్లు డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని బి. పవిత్ర బి.ఎస్సి రెండవ సంవత్సరం ఖో ఖో విభాగంలో యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రదర్శన చూపించి సౌత్ జోన్ ఖో ఖో పోటీలకు ఎంపిక అయినది. ఈనెల 27 నుండి 31 వరకు కేరళ క్యాలికట్ యూనివర్సిటీలో సౌత్ జోన్ ఖో ఖో పోటీలకు పాల్గొంటుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మరియు వైస్ ప్రిన్సిపల్ ఎం. ఓబులేష్ ,ఫిజికల్ డైరెక్టర్ జి సురేష్ అధ్యాపకులు విద్యార్థిని బి.పవిత్ర ను అభినందించారు.

### శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు

# తితిదే కార్యక్రమాలు

**పత్తికొండ డిసెంబర్ 23సూర్య న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి శు



క్రవారం వరకు పత్తికొండలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రతి రోజు సాయంత్రం 6–00 గంటల నుండి 8–00 గంటల వరకు మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రముఖ నాటక రంగ కళాకారులు పాయసం పెద్ద రంగారెడ్డిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అమరావతి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ పత్తికొండ ప్రఖండ అద్యక్షులు వీరరాజు, ఆర్.ఎస్.ఎస్. ప్రముఖ్ రామలింగయ్య, ప్రముఖ నాటక రంగ కళాకారులు పాయసం పెద్ద రంగారెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

### రామలక్ష్మి వీవర్స్ కాలనీలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**పెడన డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** పట్టణంలోని రామలక్ష్మి వీవర్స్ కాలనీలో పెంతుకోస్తు ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ దైవ సేవకులు పాస్టర్ జోసెఫ్ వారి ఆధ్వర్యంలో



సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పెంతుకోస్తు ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ పరిచర్యల డైరెక్టర్ రె!! స్టాన్లీ థామస్ ముఖ్యఅతిథిగా పాల్గొని సర్వ మానవాళికి లోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రభువు అని దైవ సందేశం అందించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి వృద్ధులకు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. చిన్నారులు ప్రత్యేక పాటలతో అలరించి దేవదూత, క్రిస్మస్ తాత వేషధారణలతో సూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ కృపా సాగర్ సంఘ పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,

# వసతి దీవెన మొత్తం విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

**హిందూపురం డిసెంబర్ 23సూర్య న్యూస్ :** పెండింగ్ లో ఉన్న వసతి దీవెన, ఫీజు రీ ఎంబర్స్ మెంట్ మొత్తం విడుదల చేయాలి అని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జి వెంకటేష్ కు సోమవారం వినతి పత్రమ్ ఎస్ఎఫ్ఐ నాయకులు, అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1480కోట్లు పెండింగ్ లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు క్వార్టర్ల రూపంలో డబ్బులు జమ అయ్యేటివి గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక క్వార్టర్ మాత్రమే విడుదల అయ్యి మిగత మూడు క్వార్టర్లు విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు దానిలో ఒక క్వార్టర్ ఫీజు 708 కోట్లు విడుదల చేశారు. మూడు క్వార్టర్లకు సంబంధించి దాదాపు 2100 కోట్లు విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియం బర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదలకాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యులు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు



ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారుగతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో యువగళం పాదయాత్రలో మేము అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని పీజీ విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ గారు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పైబడిన ఇంతవరకు జీవో నెంబర్ 77 పైన మాట్లాడటం లేదని మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు. అదేవిధంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలి, అదేవిధంగా విద్యార్థుల సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. నారా లోకేష్ మా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని హామీ ఇచ్చినప్పటికీ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యాశాఖ మంత్రి మాటను గాలికి వదిలేసి విద్యార్థులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని మండిపడ్డారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేయలేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దిలీప్, మంజునాథ్, దర్శన్, గోవిందు, తిప్పేష్, పాల్గొన్నారు.

### రెవిన్యూ సదస్సులు...

# సద్వినియోగం చేసుకోవాలి

**జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు**

**పాడేరు డిసెంబర్ 23సూర్య న్యూస్:** రెవిన్యూ సదస్సు లు సద్వినియోగం చేసుకోవాలని జి సి సి డైరెక్టర్ బొర్రా. నాగరాజు పంచాయతీ ప్రజలకు అవగాహన కల్పించారు.



సోమవారం పాడేరు మండలం సలుగు పంచాయితీ రెవెన్యూ సదస్సు పాడేరు తహసిల్దార్ వి త్రినాథ్ నాయుడు సారధ్యంలో నిర్వహించిన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశం మేరకు రెవెన్యూ సమస్యలు గ్రామంలో అధికారి రెవెన్యూ యంత్రాంగం వద్ద సమస్యలను తెలుసుకొని సత్వర పరిష్కారానికై వేదిక అన్నారు. దీన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ ఎంపీటీసీ సిహెచ్ మీనా గ్రామ పెద్దలు ఆర్ కృష్ణారావు దూసూరు గంగరాజు టిడిపి యువ నాయకులు సురేంద్ర రెవెన్యూ ఆర్ ఐ నల్లన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మినీ గోకులాలను తనిఖీ చేసిన

# ఏపీడి అల్లిపీరన్





**సి.బెళగల్ డిసెంబర్ 23 సూర్య న్యూస్** మండలంలోని వివిధ గ్రామాలలో నిర్మిస్తున్న మినీ గోకులాలను ఎమ్మిగనూరు క్లస్టర్ ఏపీడీ అల్లిపిరన్ బెలగల్ లో అల్లంరాజు సైటును, కాంపాడులో,యువరాజు,జయన్నకు సంబంధించిన మినీ గోకులాల స్థలాలను పరిశీలించారు,అనంతరం ఎంపిడివో ఆఫీసులో %ఖజూశీ,జీవ%, టెక్నికల్ అసిస్టెంట్లతో మీటింగు నిర్వహించి,అన్ని గ్రామాలలో కచ్చితంగా పనులు పెట్టాలి, జనరేషన్ పని దినాల సంఖ్యను పెంచాలి పూర్తి అయినా పనులను క్లోజ్ చేయాలి, ప్రతి గ్రామ పంచాయతీలో కొత్త పనులు గుర్తించాలి, సిబ్బంది అందరూ ప్రతి రోజు ఉదయం జరుగుతున్న పనులను తనిఖీ చేయాలని తెలిపారు.

### పెదనంది పుట్టు లో ఘనంగా

# మెగా క్రిస్మస్ వేడుకలు

**ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయం-వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావ**

**పాడేరు డిసెంబర్ 23సూర్య న్యూస్:** హుకుంపేట మండలంలోని, చీకుమద్దుల ల పంచాయితీ, పెద నంది పుట్టు గ్రామంలో క్రిస్మస్ సంబరాలు పాస్టర్ దంపతులు మర్రి



అర్జున్–రంభ,సంఘ పెద్ద సీదరి బేసు గార్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెగా క్రిస్మస్ వేడుకల్లో హు కుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడు తూ... ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని,సాటి మనిషినీప్రేమ, ఆప్యాయత,



ద య ం , క ర ు ణ చూపడం, ఆప దలో ఉన్నవారికి ఆదుకోవ డం, జీవితానికి నిజ మైన పరమార్థం అన్నారు. ప్రజా ప్రతినిధులు, దైవ సేవకు లకు దు శ్యాలువతో సన్మా నం చేసిన అనం తరం ,సామూహిక అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీకుమద్దుల సర్పంచ్ సూకూరు బొంజన్న దొర,గన్నేరు పుట్టు సర్పంచ్ సోకేలి కృష్ణా రావు, మాజీ సర్పంచ్ సూడిపల్లి లక్ష్మీ ప్రమీల,చీకుమద్దుల వైస్ సర్పంచ్ మర్రి ఉత్రన్న, దైవ సేవకులు సూపర్ వైజర్ వంతాల గోపాల్,పాస్టర్స్ జాషువా, సాల్మన్, వెంకట్, రాజేష్, కామేష్, కామారాజు, నూకరాజు, లక్ష్మణ్, గ్రామ పెద్దలు మర్రి సుబ్బారావు, గ్రామ నాయుడు మర్రి రామ్మూర్తి, విశ్వాసులు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### విశ్వహిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

# ఈ నెల 25వ తేదీన భారతీయ జనతా పార్టీలోకి చేరిక

**కానివిని ఎరగని రీతిలో సుమారు పదివేల మందితో బీజేపీలో చేరిక ...భారీ బహిరంగ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు**

**తూర్పుగోదావరి/ గోకవరం దేశంబర్ 23సూర్య న్యూస్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఈ నెల 25వ తేదీన భారతీయ జనతా



పార్టీలోకి చేరుతు న్నారు. కానివిని ఎరగని రీతిలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సు మారు పదివేల మందితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షు లురాలు శ్రీమతి దగ్గుపాటి పురం దేశ్వరి సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. దీనికి సంబంధించి గోకవరంలోని తంటికొండ రోడ్డు సీఎండీ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సభకు ఇప్పటికే దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అక్కడక్కడ జరిగే బహిరంగ సభ తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామంలో జరగడం విశేషం. సభకు వచ్చే బీజేపీ పెద్దలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అతిథులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజల కోసం జర్మనీ షెడ్లు



ఏర్పాటు చేసారు. ఈ సభకు వచ్చేవారి కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు, తాగునీరు, చిన్న పిల్లలతో వచ్చే వారు ఇబ్బంది పడకుండా పాలు తదితర ఏర్పాట్లు కల్పిస్తున్నారు. గోకవరం గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలన్ని కాసాయి జెండాలతో రెపరెపలాడుతున్నాయి. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంట్లో కార్యక్రమంగా భావించి సభకు హాజరై



విజయవంతం చేయాలనీ కోరారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరు జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్ట మంగరాజు, బీజేపీ మండల అధ్యక్షులు సత్తి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 24 డిసెంబర్, 2024

### మీకోసం లో ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించిన

# జిల్లా జాయింట్ కలెక్టర్

**మచిలీపట్నం కలెక్టరేట్ డిసెంబర్ 23సూర్య న్యూస్ :** జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సోమవారం కలెక్టరేట్లో మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ




సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం పనిచేసే పారదర్శకత సమర్థవంతమైన జవాబుదారీ పరిపాలన అందించడం ముఖ్య ఉద్దేశంతో ఈనెల 19 నుంచి 25 వరకు ప్రశాసన్ గావ్ సప్తహ్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మరియు పరిష్కరించబడిన ప్రజల సమస్యలకు సంబంధించి సక్సెస్ స్టోరీస్ ఈనెల 25 లోగా సమర్పించాలన్నారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) చాలా ఎఫెక్టివ్ గా నిర్వహిస్తున్నట్లు, అదే మాదిరిగా మండల స్థాయిలో నిర్వహించాలని మండల తాసిల్దార్లకు విసీ ద్వారా సూచించారు. మీకోసంలో అర్జీదారులను గౌరవించి సరైన సీటింగ్, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని, వారి సమస్యలు ఓపికతో విని పరిష్కార చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లకు సూచించారు. సోమవారం ఉదయం 10:00 కల్లా మండలాల్లో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరు తీసుకుని రిపోర్టు చేయాలన్నారు. ప్రజల నుండి అర్జీలు ఎక్కువగా ఆస్తులకు సంబంధించిన సమస్యల మీద వస్తున్నాయని, కావున ఆస్తులకు సంబంధించి పార్టీషన్స్, వీలునామా వంటి అంశాలలో తాసిల్దార్లు తగిన అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సబ్ రిజిస్ట్రార్లు ఇందుకు సహకరించాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఒక్కొక్క జిల్లా అధికారి ఒక్కొక్క చెట్టును నాటాలని, సంరక్షణ చర్యలు తీసుకోవాలని, చెట్టు పేరుతో బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 28న ఉమ్మడి కృష్ణాజిల్లాలో వన్ మన కమిషన్ ఆన్ ఎస్సీ సబ్ క్లాసిఫికేషన్ విజిట్ ఉంటుందని, కావున వివిధ శాఖల అధికారులు నిర్దేశించిన ప్రొఫార్మాలో సమాచారం సమర్పించాలన్నారు. దీనిని క్రోడీకరించి కమిషన్ ముందు ప్రజెంట్ చేయడం జరుగుతుందన్నారు. తొలిత జాయింట్ కలెక్టర్ జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంస్థ, నేషనల్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో దివ్యాంగ లబ్ధిదారురాలికి స్వయం ఉపాధి కోసం 5 లక్షల రూపాయల చెక్కు అందజేయాగా, ఈ మొత్తాన్ని లబ్ధిదారు నెలకు 9666/- చొప్పున తిరిగి చెల్లించవలసి ఉంటుందని జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కామరాజు తెలిపారు. మీకోసం అర్జీలలో బందరు మండలం గోకవరం గ్రామానికి చెందిన మంచం మీద నుండి లేవలేని స్థితిలో ఉన్న దివ్యాంగురాలు చిట్టిప్రోలు హిమబిందుకు ప్రస్తుతం వికలాంగ పింఛను 6 వేలు వస్తున్నదని, దీనిని 15 వేలకు పెంపు చేసి మంజూరు చేయాలని కోరుతూ తల్లి హిమబిందు మీకోసం లో అర్జీ సమర్పించారు. గుడివాడకు చెందిన వృద్ధ దంపతులు అల్లాడ నాంచారయ్య తన కొడుకు తమ బాగోగులు చూడడం లేదని న్యాయం చేయాలని కోరుతూ తన భార్యతో కలిసి మీకోసంలో అర్జీ సమర్పించారు. అర్జీ స్వీకరించిన డిఆర్ఓ సంబంధిత ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి వీరి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మెప్మా పీడీ పీ. సాయిబాబు, సివిల్ సప్లై డిఎం పద్మాదేవి జేసి తో కలిసి అర్జీలు స్వీకరించగా, డీఎస్ఓ వి పార్వతి ఐ సి డి ఎస్ పి డి ఎస్ సువర్ణ హౌసింగ్ పీడీ ఎస్ వెంకట్రావు టి సి హెచ్ ఎస్ డాక్టర్ జయ కుమార్, జిల్లా ట్రెజరీ డిడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎ.బి. యం.సంఘ పెద్దలు మరియు యూత్ ఆధ్వర్యంలో

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**దేవనకొండ డిసెంబర్ 23సూర్య న్యూస్** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా ఎ. బి. యం. సంఘ పెద్దలు మరియు యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి




కబడ్డి పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి 30,0000 వేల రూపాయలు వైస్సార్ సిపి జిల్లా కోశాధికారి కొత్తకపు మధు సుధాన్ రెడ్డి రెండవ బహుమతి 20,000 వేల రూపాయలు గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ బహుమతి మూడవ బహుమతి 10,000 వేలు రూపాయలు కేడీసీసీ మాజీ డైరెక్టర్ దాసరి లుముంబ నాలుగవ బహుమతి 7,000 వేలు రూపాయలు రామచంద్ర ఐదవ బహుమతి 5,000 వేలు రూపాయలు ఎస్సీ కాలనీ ఆటో యూనియన్ వాళ్ళు ఇస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల జట్లు 24-12-2024 లోపల నమోదు చేసుకోవాలని తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :- 9346414081,9642045942, 9959200387 తెలపాలని కోరారు. ఈ కబడ్డి టోర్నమెంట్లో పాల్గొదలచిన జట్లు 500 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు

### సురవరపు కుటుంబ సభ్యులు

# అగాపే ఆశ్రమంలో గ్రైండర్ పంపిణీ

**యాడికి డిసెంబర్ 23 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డు లో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఫౌండర్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రైండర్





లేక మసాలాలు వేయడం కోసం, దోశ పిండి కోసం వంట పని నిమిత్తము ఎంతో ఇబ్బంది పడేవారు. ఆ ఇబ్బందిని చూడలేక అవస్థ పడుతున్నారని తెలుసుకొని సురవరపు లక్ష్మిరెడ్డి, భార్య శైలజ, కుమారుడు అభిలాష్ , కుమార్తెలు శ్రీజ, శ్రీలత వీరి కుటుంబము ఆశ్రమానికి సహాయం చేయాలని వారి వంతుగా 18000 వేల రూపాయలు ఖర్చుపెట్టి, ఆశ్రమానికి గ్రైండర్ పంపిణీ చేయడం జరిగింది. అందువల్ల నేను ఆశ్రమంలో వారు కూడా సంతోషించామన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సత్యప్రమాణానికి నేటికి నాలుగు వసంతాలు

**నిజం వైపు నిలిచిన బిక్కవోలు లక్ష్మీగణపతి...నా ప్రమాణంలో నిజం ఉంది కనుక గణపయ్య నా వైపు తీర్పు ఇచ్చాడు... నల్లమిల్లి**

**బిక్కవోలు డిసెంబర్ 23 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సరిగ్గా నాలుగు సంవత్సరాల క్రితం ఇదే రోజు అనగా డిసెంబర్ 23న సత్య ప్రమాణాల ఘట్టం



జరిగింది ఆ సత్య ప్రమాణాల విశ్లేషణ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కూడా సృష్టించిన సంగతి అందరికీ విధితమే ఆరోజు మీడియా మొత్తం ఇదే అంశాన్ని హైలైట్ చేసింది. నాడు సత్యప్రమాణం చేసిన తర్వాత వచ్చిన అసెంబ్లీ ఎన్నికలలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిజాయితీకి దైవం అండగా నిలిచింది. ప్రజలు ఎన్నికలలో బ్రహ్మరథం పట్టారు. నిజం నిప్పులాంటిదని నిరూపించి గెలిచిన నల్లమిల్లి తాను సత్యప్రమాణం చేసి నాలుగేళ్ళు పూర్తైన సందర్భంగా అదే బిక్కవోలు లక్ష్మీగణపతి స్వామి వారిని నేడు దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యమేవ జయతే అని గాంధీ మహాత్ముడు చెప్పిన విషయం గుర్తుచేస్తూ సత్యమే జయిస్తుంది ఎప్పటికైనా అని 2020 వ సంవత్సరం, డిసెంబరు 23 వ తేదీన ఇదే లక్ష్మీగణపతి ఆలయం ఒక అత్యద్భుతమైన రాజకీయ ఆవిష్కరణకి వేదికైందని ఆనాడు శాసనసభ్యునిగా ఉన్న డా సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు వారి సామంతరాజుల అవినీతి మొదలై యేడాదిన్నర కాలంలో పెచ్చుమీరిపోయిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తున్న నేపథ్యాన్ని తట్టుకోలేక అసహనంతో వారు నన్ను సతీసమేతంగా సత్యప్రమాణానికి ఆహ్వానించడం, నేను దానికి అంగీకరించి సత్యప్రమాణానికి రావడం ఈ సంఘటన నియోజకవర్గ ప్రజలకే కాకుండా ప్రపంచ వ్యాప్త తెలుగు వారందరికీ తెలిసేలా చేసింది. ఆరోజున నేను సత్యప్రమాణానికి ఇష్టపడను అనుకొని నాటి ఎమ్మెల్యే నాకు సవాల్ విసరడం, నేను రావడానికి అంగీకరించడంతో వారు పోలీసులను వాడుకొని నాపై, మా నాయకులపై దాష్టీకం జరిపించి మమ్మల్ని హౌస్ అరెస్టులు చేయించడం జరింది. మరలా మాట మార్చి వారు మధ్యాహ్నం 2.30 కి ప్రమాణం చేస్తారు మీరు 4.30 కి చేయండి అంటూ పోలీసులతో రాయబారం చేయించడం దానికి నేను



అంగీకరించకపోవడం జరిగింది. చివరకు మీడియా జోక్యంతో ఇద్దరినీ 2.30 గంటలకే చేయించే ఏర్పాట్లు జరిగాయి. ఆంక్షల నడుమ, విపరీతమైన పోలీసు బందోబస్తు మధ్య, రోప్ పార్టీల సహకారంతో ఇక్కడకి తీసుకువస్తే ఇక్కడ సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ప్రవర్తించిన తీరు ఎంత దుర్మార్గంగా ఉందో ప్రపంచం అంతా చూసారు. ఏ ఆలయంలోనూ లేని విధంగా ఇక్కడ సాక్షాత్తు మూలవిరాట్ ని స్పృశించే అవకాశం ఉంది. ఆ మూలవిరాట్ సన్నిధిలో ఉన్నామనే స్పృహ లేకుండా నాడు ఆదిలక్ష్మి ప్రవర్తించిన తీరు దారుణం. స్వామి వారి సన్నిధిలో ఉండి కూడా నన్ను పరుష పదజాలంతో దూషించగా సూర్యనారాయణరెడ్డి అసహనంతో సాక్షాత్తూ ఆ స్వామి వారి పైనే చెయ్యి చేసుకోవడం మనం చూసాం ఈ చర్యతో ఆ లక్ష్మీగణపతి స్వామి వారి నుదిటిపై నున్న వెండి బొట్టు రాలి క్రింద పడిపోవడం మనం చూసాం. ఇంతటి అసహనానికి గురై వారు మమ్మల్ని పరుషపదజాలంతో దూషించినా, అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నా మేము సంయమనంతో వ్యవహరించి వారు అడిగిన విధంగా ఆ స్వామి వారి తొండంపై నేను నా భార్య చేతులు ఉంచి ప్రమాణం చేస్తే వారు మాత్రం పూలదండలపై చేతులు వేసి ప్రమాణం చేసారు పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఈ కార్యక్రమం జరిగితే సూర్యనారాయణరెడ్డి బయటకు వచ్చి మహాలక్ష్మి ప్రమాణం చేయలేదు అని చెప్పడం జరిగింది. అయితే ఆయన మాటలు అబద్ధం అని నిరూపించేలా మా సుబ్బారెడ్డి సత్యప్రమాణం సంఘటన వీడియో తీయడం, ఆ వీడియోని మీడియాకి అందించడం ఆరోజు 5 కంటల పాటు టీవి ఛానెల్స్ లో డిబేట్ జరగడం ఆ డిబేట్ లో సూర్యనారాయణరెడ్డి సభ్యత, సంస్కారం లేకుండా ప్రవర్తించడం ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూ చూసారు అయినప్పటికీ కూడా వారి వాదననే బలపరుచుకుంటూ



అసత్యాన్ని సత్యంగా వమ్మించే ప్రయత్నాన్ని చేసారు కానీ చివరకు సత్యమే గెలిచింది అనేది వాస్తవం అని ఆయన అన్నారు. భగవంతుడు ఎవరినీ శిక్షించడు, ఎవరికీ వరాలనివ్వడు. ఎవరి అర్హతను బట్టి, ప్రవర్తనను బట్టి అవకాశాలు ఇస్తాడు. ఆ అవకాశాలను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని కల్పిస్తాడు అని సత్య ప్రమాణాల అనంతరం నాకు ఎమ్మెల్యే టికెట్ డోలాయమానంలో ఉన్న తరుణంలో సూర్యనారాయణరెడ్డి ఇక్కడకు వచ్చి భగవంతుని మీద అసత్య ప్రమాణం చేసినందునే టికెట్ రాలేదంటూ మాట్లాడటం జరిగింది. కానీ నాకు టికెట్ దక్కనీయకూడదంటూ వారు చేసిన ప్రయత్నం కారణంగా వారికి రాజకీయంగాను నష్టం జరిగింది, ఆర్థికంగాను నష్టం జరిగింది. నాకు టికెట్ రాకుండా చేసేందుకు వారు అనేక కోట్ల రూపాయిలు ఖర్చు చేయడం జరిగింది. అదంతా బూడిదలో పోసిన పన్నీరు అయింది అని ఈరోజు సత్యం గెలిచింది అనే విషయం మాత్రమే నేను చెపుతున్నా తప్పించి నేను వక్రభాష్యాలు చెప్పడం లేదు. లక్ష్మీగణపతి ఆశీస్సులతో, కార్యకర్తల శ్రమతో, ప్రజల అండదండలతో నేను శాసనసభలో అడుగుపెట్టడం జరిగింది. కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తూ ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు మండల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, బిక్కవోలు గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

### మండలంలో రోడ్ల మరమ్మతులు...

# వెంటనే చేపట్టాలి: డివైఎఫ్ఐ

**దేవనకొండ డిసెంబర్ 23సూర్య న్యూస్** మండలంలో అధ్వానంగా రోడ్ల రోడ్లపై పాలకుల దృష్టి పెట్టాలని వెంటనే మరమ్మత్తులో చేపట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం



(డివైఎఫ్ఐ) మండల కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు మండలం లోని రోడ్ల అద్వాన పరిస్థితి పై ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానిక ఈదులు దేవరబండ దగ్గర నుండి బండపల్లి వరకు, కప్పట్రాళ్ల నుండి బండగట్టు వరకు, పుల్లాపురం నుండి తెర్నేకల్, కరివేముల తెర్నేకల్, గుండ్లకొండ బేతపల్లి వరకు రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు పాలకులు మాటలకే పరిమితం అవుతున్నారని ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనలో విఫలమవుతున్నారని విమర్శించారు. రోడ్లు మరమ్మత్తులు చేపట్టకపోతే రాబోయే రోజుల్లో ప్రజలను కలుపుకొని డివైఎఫ్ఐ ఆందోళన ఉధృతం చేస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా వెలమకూరు దగ్గర వరకు బీటీ రోడ్డు మరమ్మతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్,గిరిబాబు, శివశంకర్ ప్రకాష్,దితరులు పాల్గొన్నారు.

### దివి పునర్నిర్మాణంలో

# క్రైస్తవ మిషనరీల పాత్ర ఎనలేనిది

**సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎన్నారై బొబ్బా**

**అవనిగడ్డ డిసెంబర్ 23సూర్య న్యూస్ :** దివి సీమ ఉప్పెన అనంతరం ఈ ప్రాంత పునర్నిర్మాణంలో క్రైస్తవ మిషనరీల పాత్ర ఎనలేనిది అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం నేత, ఎన్నారై బోబ్బా గోవర్ధన్ అన్నారు.. చల్లపల్లి మండలం మేకా వారి పాలెం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ



గ్రామాల్లోని క్రైస్తవ సంఘాలు దివి సీమ ఉప్పెన నాటి సంఘాలను స్పూర్తిగా తీసుకొని తమ పరిధిలోని గ్రామాల్లో చదువు ఆవశ్యకత గురించి ప్రజలను చైతన్య పరచాలన్నారు.. మేకా వారి పాలెం గ్రామంలో పాస్టర్ అల్లాంశెట్టి ఎర్మీయా సంఘ విశ్వాసులకు భక్తి మార్గంతో పాటు నైతిక విలువలు, చదువు ఆవశ్యకత గురించి వివరిస్తూ పిల్లల భవితకు బాటలు వేయడం అభినందనీయం అని ప్రశంసించారు.. ఈ సందర్భంగా సండే స్కూల్ పిల్లలకు బహుమతులు, సంఘ సేవకులకు నూతన దుస్తులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రార్ధనా మందిర నిర్మాణ కర్తల్లో ముఖ్యుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, రిటైర్డు ఈవోపీఆర్డీ దాసి సీతారామరాజు, మేడికొండ విజయ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


# ఇంటి పన్ను బకాయి ఉందా.? అయితే 'నో' సర్వే..!

**ఇంటి పన్ను కడితేనే ఇందిరమ్మ సర్వే...!...లేకుంటే సర్వే లేదంటూ వెనుదురుగుతున్న అధికారులు..!**

**మున్సిపాలిటీలో సర్వే అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు**

**ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారులు వింతపోకడలు..!...కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు**

**మణుగూరు డిసెంబర్ 23 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మణుగూరు మున్సిపాలిటీ అధికారులు అబాసుపాలు చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాల నమోదు సర్వే పారదర్శకంగా చేయాలని ఉన్నతాధికారులు సూచిస్తున్న మున్సిపాలిటీలో మాత్రం సర్వే చేస్తున్న అధికారులు అందుకు భిన్నంగా చేస్తున్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో సర్వే చేస్తున్న అధికారులు ఇంటింటికి తిరుగుతూ ఇంటి పన్ను బకాయి ఉందా.? ఉంటే సర్వే మీకు చేయడం లేదు, ఇంటి పన్ను కట్టిన తర్వాతనే మీకు సర్వే చేస్తామని కరాకండిగా చెప్పడంతో లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారు. గూడు లేక అద్దె ఇంట్లో వేలకు వేలు అద్దెలు చెల్లించుకుంటూ జీవనం సాగిస్తున్నామని వాపోతున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో నైనా గూడు కట్టుకునేందుకు అవకాశం వస్తుందని ఎన్నో ఏండ్లుగా ఆశతో ఎదురు చూస్తున్నామని, యజమాని ఇంటి పన్ను కట్టకపోతే అద్దె కు ఉండే వారికైనా సర్వే చేయమంటే నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం




చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు నియంత పోకడలకు లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంటి పన్ను కడితేనే సర్వే చేస్తాం..!** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం వెళ్ళే అధికారులు ఇంటింటికి వెళ్ళి ఇంటి పన్ను బకాయి పెండింగ్ ఉందా.? అని అరా తీస్తూ సర్వే చేస్తున్నారు. ఇంటి పన్ను కట్టక పోతే సర్వే చేసేది లేదంటూ తేల్చి చెప్పేస్తూ వెనుతిరిగి పోతున్నారు. కొంతమంది దగ్గర ఇంటి పన్ను ముక్కుపిండి మరి వసూళ్లు చేస్తున్నారు. ఇంటి పన్ను చెల్లించిన తర్వాత బిల్లు చూపిస్తే సర్వే చేస్తామని లబ్ధిదారులకు చెపుతున్నారు.




ఇదేమని ప్రశ్నిస్తే మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్లు చేస్తూ సర్వే చేస్తున్నామని తెలుపుతున్నారు. ఏమైనా ఉంటే మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుకోవాలని చూస్తుండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా అధికారుల ఆదేశాలను మున్సిపాలిటీ అధికారులు భేఖాతార్ చేస్తూ ఇంటి పన్ను బకాయిలు ముక్కుపిండి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

సమయవేళన పాటించని

# హౌసింగ్ సిబ్బంది...!

గ్రీవెన్స్ రోజే అధికారులు నిర్లక్ష్యం..!

**రాయదుర్గం డిసెంబర్ 23 సూర్య న్యూస్** గృహ నిర్మాణ సంస్థ కార్యాలయంలో సాయంకాలం 4:30 నిమిషాలకి తాళం వేసుకొని తమ నివాసానికి వెళ్లిపోయిన




హౌసింగ్ అధికారులు. రాయదుర్గం పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో ఉన్న హౌసింగ్ ఆఫీస్ లో పనిచేసే అధికారులు సమయావేళన పాటించడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం రోజు తమ ఉద్యోగ సమయం పూర్తి కాకముందే తమ తమ నివాసాలకు వెళ్లిపోయిన హౌసింగ్ అధికారులు. అధికారులు సమయావేలన పాటించడం లేదని లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా సోమవారం గ్రీవెన్స్ డే రోజు కూడా నిర్లక్ష్యంగా రాయదుర్గం రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యాలయానికి తాళం వేశారు. తాళం వేయడంతో హౌసింగ్ లబ్ధిదారులు నిరాశతో వెనుతిరిగారు. ప్రతిరోజు తమ ఉద్యోగ సమయం కంటే ముందుగానే తమ తమ నివాసాలకు వెళ్ళిపోతున్నారని చుట్టుపక్కల ఉన్న ఇళ్లలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు విన్నవించారు.

జూడ పోటీలు సెలక్షన్ జరుగుతున్నాయి అందరూ

# సద్వినియోగం చేసుకోండి




**పామిడి డిసెంబర్ 23 సూర్య న్యూస్** : పోటీలు సెలక్షన్ గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీలో జరుగుతున్నందున ఎవరైనా జూడ పోటీల్లో పాల్గొనదలచిన వారు ఆసక్తి ఉన్నవారు ఎంచుకోవాల్సిందిగా పలు సంఘాల నాయకులు పాత్రికేయులు సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ మన మండలం నుంచి ఎవరైనా జొడాఫోటీలో పాల్గొని తెలిసినవారు నేడు అంబేద్కర్ భవనమునందు సెక్షన్ చేయుచున్నాము. ఈ అవకాశాన్ని అందరూ సద్విని చేర్చవలసిందిగా కోరుచున్నాము సాకె గోవిందు,అశోక్,మధు, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు పట్టణానికి పట్టణ అధ్యక్షులను నియమించడం

# హాస్యాస్పదంగా వుంది

కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్

**గుంతకల్లు డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం అనంతపురం జిల్లా అధ్యక్షులు వై.మధుసూధన్ రెడ్డి గుంతకల్లు పట్టణానికి పట్టణ



అధ్యక్షులను నియమించడం హాస్యాస్పదంగా వుంది ఈనెల 6 వ తేదీన గుంతకల్లు సమన్వయకర్త అయిన నాకు తెలపకుండా తిమ్మారెడ్డి ని నియమించారు. ఆయన ఒక్క రోజు గడవక ముందే ఆయన చనిపోవడం అందరికి తెలిసిన విషయమే తదనంతరం గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త అయిన నేను గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసిన నాకు అండదండగా వున్న తగరం రామాంజనేయుల ను పట్టణ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈయన గత 15 రోజుల నుండి కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పని చేస్తున్నారు. ఈయనను కాదని జిల్లా అధ్యక్షులు అన్నీ పార్టీలు తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వ్యక్తిని ఈ రోజు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా నియమించడం చాలా విడ్డురంగా వుంది జిల్లా అధ్యక్షులు కి అనంతపురం పార్లమెంట్ సెగ్మెంట్లో 7 నియోజకవర్గాలు ఉండగా ఏ నియోజకవర్గంలో కానీ ఇప్పటి వరకు తన నియోజకవర్గం తో పాటు పట్టణ అధ్యక్షులుగా ఏవ్వరిని నియమించిన ధాఖలాలు లేవు మరి గుంతకల్లు పైనే ఎందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాడు? పార్టీకి గత 15 సంవత్సరాలు గా పనిచేయని వారికి ఎందుకు కొమ్ము కాస్తున్నాడు. గుంతకల్లు పట్టణ అధ్యక్షులు విషయమై షర్మిలా తో చర్చించడం జరిగింది. సమన్వయకర్త సూచించిన వ్యక్తికే ప్రకటిస్తాం అని చెప్పడం జరిగింది. కావున తగరం రామాంజనేయులు పట్టణ అధ్యక్షులుగా కొనసాగుతారు అని పత్రికాముకంగా పట్టణ ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు.

అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను

# ఖండించిన మండల ఎంఆర్ పిఎస్ నాయకులు

**మహబూబాబాద్ డిసెంబర్ 23 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో రామగుండాల, కోటగడ్డ ప్రధాన రహదారి కూడలిలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విగ్రహం వద్ద బయ్యారం మండల అంబేద్కర్ యువజన సంఘం, అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెరుకుపల్లి నరసయ్య నాగమణి, దాసరి శ్రీధర్,బాల్యం రవి ల అధ్యక్షతన సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ ఐన్టియుసి మండల కార్యదర్శి బరిగెల ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే కేంద్ర ప్రభుత్వం అతన్ని వెంటనే భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో భాగంగా రిజర్వేషన్ ఫలాలను అంది పుచ్చుకొని ఎంపీ,కేంద్రహెూంమంత్రి అయిన అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసిననందున అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని,వెంటనే అంబేద్కర్ విగ్రహం ముందు క్షమాపణ చెప్పాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబయ్యారం సొసైటీ సింగిల్ విండో డైరెక్టర్ చెరుకుపల్లి నరసయ్య, నాగమణి, అంబేద్కర్ యువజన సంఘ మండల అధ్యక్షులు బాల్యం రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు దాసరిశ్రీధర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, కందిపాటినాగయ్య, ఎస్ కే మైబు,అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు కందిపాటి నాగరాజు, ఒగ్గుఉదయ్, గుండెపాక సారయ్య, గుండబాక సుమన్, పోతురాజు మన్మధరావు, బాల్యం నవజ్యోత్, తదితరులు పాల్గొన్నారు.

38 వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**నంద్యాల డిసెంబర్ 23 సూర్య న్యూస్** పట్టణంలోని వైయస్సార్ నగర్ లో 38 వార్డు ఇంచార్జ్ టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో వారి స్వగృహం









నందు ముందుగానే సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా రెండు రోజుల నుండి ముమ్మరంగా సాగుతున్నాయి,దైవ సేవకులు పాస్టర్లు పాల కిషోర్, సోమ్లా నాయక్, యూసఫ్ నాయక్, బాలరాజ్, స్టీవెన్ జోసఫ్, సామెల్, ఇశ్రాయిల్, సుందరం, ఉత్తర జోసెఫ్, ఏంజెల్ పాల్గొని తాటికొండ బుగ్గ రాముడు స్వగృహం నందు సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. అనంతరం ఇంట్లో కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పాస్టర్లు మాట్లాడుతూ ఈ సందర్భంగా యేసుక్రీస్తు ప్రభువు పునరుద్దానుడై జన్మించిన జననము గూర్చి బైబిల్ నుండి వివరించి ప్రార్థనలు చేశారన్నారు. చిన్నపిల్లల నాట్యాలతోను, పెద్దల సంగీత వాయిద్యాలతో, ప్రతి వీధిలో, ప్రతి సందులో, ఏసుక్రీస్తు సువార్తను ప్రకటించారు. డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మందిరానికి వచ్చి ప్రార్థన మందిరాలలో పాల్గొనాలని పాస్టర్లు సూచించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీనియర్ న్యాయవాది స్టేట్ మార్క్ ఫ్రెండ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ, వైఎస్ఆర్ నగర్ లో నేను రెండో సంవత్సరం పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని నన్ను ఆహ్వానించిన 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడును ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అలాగే ఈ క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు ముఖ్యమైన పండుగని క్రీస్తు బోధనలు ఆచరణీయమని, దయామయుడు అయిన ఏసు




మానవాళి కోసం రక్తంచిందించారని తెలిపారు, ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు...38 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూక్రిస్మస్ పండుగ సందర్భంగా నా వంతుగా 38 వార్డు ప్రజలకువితంతువులకుమహిళలకు ,వికలాంగులకు, సుమారు 300 వందల మందికి పైగా బట్టలు పంపిణీ 100 మందికి పైగా పాస్టర్లకు దైవ సేవకులకు ,నూతన వస్త్రములను ప్యాంటు, షర్టు కలిగిన జత బట్టలను మార్క్ ఫ్రెండ్ స్టేట్ డైరెక్టర్ తులసి రెడ్డి, చేతుల మీదుగా పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమని ఈ సంవత్సరం నా మనవడి నామకరణం సందర్భంగా ఈ క్రిస్మస్ వేడుకలను ఇంత పెద్ద ఘనంగా నిర్వహించడం ఇదే మొదటి సారని అందరూ కూడా నా మనవడిని మనసారా ప్రజలందరికీ దీవెనలు ఆ క్రీస్తు యేసు దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు,అలాగే మనం కూడా ఆ యేసు క్రీస్తు చెప్పిన విధంగానే శత్రువులను ప్రేమించాలని,వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతిదూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమేసంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ..శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామనిపిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో దైవజనులు పాస్టర్లు పాల కిషోర్, సోమ్లా నాయక్, యూసఫ్ నాయక్, బాలరాజ్, స్టీవెన్ జోసఫ్, సామెల్, ఇశ్రాయిల్, సుందరం, ఉత్తర జోసెఫ్, ఏంజెల్, టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు ,తాటికొండ మహేష్,షేక్ మున్నా, మద్ద నవీన్,ఆలీ,ప్రజలు పాల్గొన్నారు.

క్రీస్తు జ్యోతి పాఠశాలలో ఘనంగా

# సెమీ క్రిస్మస్ వేడుకలు

**మహానంది డిసెంబర్ 23సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలను పాఠశాల





కరస్పాండెంట్ సిధిన్ సాముయెల్ , ప్రిన్సిపల్ జీనా బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల మిషన్ ఫాదర్ డిపిన్.కె.డానియల్ హాజరయ్యె ఆయన మాట్లాడుతూ కరుణామ యుడైన యేసు ప్రభువు లోక రక్షకుడు శాంతి మార్గాన్ని ప్రబోధించారని, మంచి మార్గంలో నడవడం కోసం మార్గం చూపిన వాడిగా ఏసుక్రీస్తును కొనియాడారు. కరస్పాండెంట్ సిధిన్ సాముయెల్ మాట్లాడుతూ..క్రిస్మస్ గొప్పతనాన్ని వివరించారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశానికి ప్రతీకగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని తెలిపారు. శాంతా క్లాస్, దేవదూత వేషధారణతో విద్యార్థి అందరిని ఆకట్టుకున్నాడు. చిన్నారులు క్రిస్మస్ సందేశాన్ని చాటే పలు నాటికలు ప్రదర్శించి సందడి చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, చిన్నారులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్ట దగ్గర కల్వర్ట్ నిర్మాణం

# ఏర్పాటు చేయాలి

: జనసేన నాయకులు

**దేవనకొండ డిసెంబర్ 23సూర్య న్యూస్ :** మండల కేంద్రం నుండి నేల తలమారి ,గుండ్లకొండ ,పల్లె దొడ్డి , ఓబులాపురం, జిల్లా బుడకల మరియు దాదాపుగా 12



గ్రామాలకు వెళ్లే రహదారి, చుట్టుపక్కల గ్రామ రైతుల కూడా పొలాలకు వెళ్లే వారికి కూడా రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. చెరువు పైనుంచి నీరు రోడ్డుపైన పారడం వలన రోడ్డు పాచి పట్టి, రోడ్డుపై ప్రయాణించు వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది అలాగే ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కావున ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని దేవనకొండ మండల అభివృద్ధి అధికారి కి జనసేన పార్టీ నాయకులు ఏ ఉచ్చురప్ప,బి రామాంజనేయులు, వి గోవిందు, నరేష్ వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సమస్యకు ఇంజనీర్ తో చర్చించి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ

**జగ్గయ్యపేట డిసెంబర్23 సూర్య న్యూస్ :** మండలంలోని జయంతిపురం గ్రామంలో సోమవారం అయ్యప్పస్వామి పడిపూజ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శేఖర్ స్వామి పూజలు నిర్వహించారు. సింగర్ భారత్ ఆధ్వర్యంలో స్వామి వారి పాటలు పాడారు. బిక్షాలు,బాలు స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు,పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఎన్.ఎస్.యు.ఐ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు

# అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 23 సూర్య న్యూస్** జిల్లా డిసిసి అధ్యక్షులు,తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య చేతుల మీదగా ఎన్.ఎస్.యు.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జాయిన్ ఎన్.ఎస్.యు.ఐ పోస్టర్ ఆవి ష్కరించరు. ఈ సందర్భంగా పోదెం వీరయ్య మాట్లాడుతూ భారతదేశ అభి వృద్ధి విద్యార్థి దశ నుండే మొదలవుతుందని విద్యార్థి దశనుండే ప్రశ్నించడం నేర్చుకోవచ్చునని అనేకమంది నేటి నాయకులు విద్యార్థి దశ నుండే ఎదిగారని గుర్తు చేశారు. అనేక రాజకీయ పార్టీలలో విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ ఎన్.ఎస్.యు.ఐ ప్రత్యేక స్థానాన్ని పొందుతుందని తెలిపారు. విద్యార్థి సమస్యలు తన బాధ్యతగా సమస్యలను సఫలీకృతం చేస్తూ ప్రతి విద్యార్థికి రాజ్యాంగం స్ఫూర్తి, నాయకుడి రాజకీయ లక్షణాలు నేర్చుకోవడంతోపాటు ప్రతి సమస్యపై అవగాహన పరిష్కరించే మార్గం, దేశ రాజకీయాల్లో విద్యార్థి విభాగం చాలా చురుగ్గా పనిచేస్తుంది అని తెలిపారు.




# జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**దేవరపల్లి డిసెంబర్ 23 సూర్య న్యూస్** శ్రీ చైతన్య పాఠశాల నందు జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రైతులను పిలిచి వారికి సత్కారం జరిపించారు రైతులను సత్కరించిన విధానంలబట్టి రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రైతుల యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక వంటి వారు అన్నం పెట్టే అన్నదాత రైతులు అని కొనియాడారు. పంటలను పండించేది రైతులు అని మనం అందరం రైతులను గౌరవించాలని పూజించాలని తెలియజేసినారు అదేవిధంగా ఏజీఎం పార్థసారథి మాట్లాడుతూ రైతుల అందర్నీ అభినందించి జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.







# ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**రైతే దేశానికి వెన్నుముక...రైతులను సన్మానించినశ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ వీరన్న**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 23 సూర్య న్యూస్** రైతుల దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీ నందుగల శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ వీరన్న ఆధ్వర్యంలో పేరెంట్స్ రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతుతన కష్టానికి జీతం తెలియని ఒకే ఒకఉద్యోగి ఈ లోకంలో రైతు ఒక్కడే తను అన్నం పెట్టాలని చూసే వాడు రైతు, సూర్యుడు రాక ముందు పొలం చేరి చుక్కలను చూచి గూటికి చేరి మట్టిని గెలిచి ముత్యపు గింజలు పండించి అన్న దాత వై ప్రజల ఆకలి తీర్చే ఓ రైతన్న క్షేమమే దేశానికి సౌభాగ్యం భోజనానికి ముందు



అందరూ ఒక్కసారి ఇలా ప్రార్థించండి భగవంతుడా ఎవరికి పొలం నుండి నేను తినడానికి అన్నం వస్తుందో వారి ఇంట్లో పిల్లలు ఆకలితో పడుకునే పరిస్థితి రానీయకు తండ్రి తిండి లేకపోయినా మనిషి బ్రతుక లేడు నాలుగు గింజలు పండించే రైతు నాన అవస్థలు పెట్ట వద్దు అది భారత దేశానికి అంత మంచిది కాదు మనది రైతు దేశం ఆకలి తీర్చే వాడు దేవుడైతే ధాన్యాన్ని పండించే వాడు అదేవుళ్ళకే దేవుడు అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల డీన్, కవిత జ్యోతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల షాపులకు
# దరఖాస్తుల స్వీకరణ

**సి బెళగల్ డిసెంబర్ 23 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విడుదల చేసిన జీవో నెంబర్ 32 వినియోగదారుల వ్యవహారాలు మరియు పౌరసరాఫరాల శాఖ 03-12-

అనుబంధం - 1

| Sl. No. | Name of the Mandal | Village / Ward | FP Shop no | Vacancy Category |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | సి బెళగల్ | కృష్ణదొడ్డి | 1305012 | OC-EWS (Women) |
| 2 | సి బెళగల్ | పోలకల్ | 1305017 | OC (Women) |
| 3 | సి బెళగల్ | పోలకల్ | 1305019 | BC-E (Women) |
| 4 | సి బెళగల్ | కొండాపురం | 1305034 | OC (Women) |
| 5 | సి బెళగల్ | సింగవరం | 1305037 | OC (Ex-Ser) (Open) |
| 6 | సి బెళగల్ | గుండ్రేవుల | 1305041 | SC (Open) |

2018 మేరకు కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలంలోని ఈ క్రింది గ్రామాలలో రేషన్ షాపు డీలర్ల షాపులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల తహసిల్దార్ టి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి కృష్ణం దొడ్డి గ్రామంలోని షాప్ నెంబర్ 1305012 దుకాణానికి ఓపెన్ క్యాటగిరి (EwS) ఉమెన్ కేటాగిరికి కేటాయించారు. పోలకల్ గ్రామంలోని షాప్ నెంబర్ 1305017 దుకాణానికి ఓపెన్ క్యాటగిరి ఉమెన్ కు కేటాయించారు .షాప్ నెంబర్ 1305019 దుకాణానికి BC-E క్యాటగిరికి చెందిన ఉమెన్ కు కేటాయించారు.కొండాపురం గ్రామంలోని షాప్ నెంబర్ 1305034 ఓసి ఉమెన్ కేటగిరికి కేటాయించారు. సింగవరం గ్రామంలోని షాప్ నెంబర్ 1305037 దుకాణానికి ఓసి కేటగిరికి చెందిన ఎక్స్ సర్వీస్ మెన్ ఓపెన్ కు కేటాయించారు.గుండ్రేవుల గ్రామంలోని షాప్ నెంబర్ 1305041 ఎస్సీ కేటగిరికి ఓపెన్ కు కేటాయించారు అని తెలిపారు.

# అన్నవరంలో అన్నీ సమస్యలే..!

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్23 సూర్య న్యూస్** జగ్గయ్యపేట మండలంలోని జె అన్నవరం గ్రామంలో పారిశుద్ధ్యం,మంచినీరు లాంటి మౌలిక సమస్యలను పరిష్కరించే నాధుడే



లేరని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎస్సీ కాలనీతోపాటు గ్రామంలోని పలు వీధులలో కూడా మురుగు కాలువలో చెత్త చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నా గ్రామ పంచాయితీకి చెందిన కార్మికులు తొలగించడంలేదనీ, ప్రజలు అనారోగ్యంకు గురైన సందర్భాలు కూడా ఉన్నాయని గ్రామ ప్రజలు విచారంవ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉంది. వీధిలైట్లు వెలగడంలేదు.ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.ఎస్సీ కాలనీలో త్రాగునీరు సరిగా రావడం లేదు.ఈ విషయంపై గ్రామ సర్పంచిని పలుమార్లు అడిగినా పట్టించుకోవడంలేదు.పంచాయతీ అధికారులు అడిగినప్పుడు కూడా వారి దగ్గర నుండి స్పందన లేదు.ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామంలోని సమస్యలు పరిష్కరించేలా చూడాలని అన్నవరం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గుంతకల్లులో గంజాయి
# ముఠా అరెస్టు

**గుంతకల్లు డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** గంజాయి తరలిస్తున్న ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్




నుండి రైలులో గుంతకల్లు కు గంజాయిని తీసుకొచ్చి గుంతకల్లు రైల్వే స్టేషన్ నుండి బళ్ళారి కి కారులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముఠాను గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ ఆధ్వర్యంలో సిబ్బంది అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మూడు కిలోల గంజాయి, క్విడ్ కంపెనీ (నంబరు కెఏ 369280) కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వన్టౌన్ సీఐ మనోహర్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ నుండి రైలులో గంజాయిని తీసుకొచ్చి గుంతకల్ రైల్వే స్టేషన్ నుండి కారులో మూడు కిలోల గంజాయిని నిందితులు బళ్లారికి తరలిస్తున్నారన్న సమాచారం తమకు అందిందన్నారు. దీంతో తాము హుటాహుటిన తమ సిబ్బందితో పాటు ఆర్పిఎఫ్ ఎస్. ఐ. జయ ప్రకాష్ రెడ్డి వారి సిబ్బంది కలిసి నిందితులు గంజాయి తరలిస్తున్న కారును సీజ్ చేసి వారిని అరెస్టు చేసామన్నారు. అరెస్ట్ అయిన వారిలో బళ్లారి పట్టణానికి చెందిన గంగా. రాము ఏ పుని రాము, రాచకొండ వెంకట సాయి, గుంతకల్లు పట్టణానికి చెందిన షికారి దుర్గేశ్ లో ఉన్నారన్నారు.వీరి నుండి మూడు కిలోల గంజాయి, నేరానికి ఉపయోగించిన క్విడ్ కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని అనంతపురం జిల్లా జడ్జి ఎదుట రిమాండ్కు హాజరు పరిచ యం ఉన్నట్లు సిఐ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి విక్రయించినా, సేవించినా, అక్రమ రవాణా నాకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు.అలాగే పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకున్నా వాటి గురించి సమాచారం తెలియజేస్తే సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## శ్రీశ్రీశ్రీ పైడమ్మ అమ్మవారి దర్శనార్థం పోటెత్తిన భక్తులు

**పెడన డిసెంబర్ 23 సూర్య న్యూస్:** పెడన పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సోమవారం నాటికి11వ రోజుకు చేరుకుంది. అమ్మవారి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. బార్లు తీరి అమ్మవారు దర్శనార్థం సోమవారం ఉదయం నుండే భక్తుల రద్దీగా విచ్చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వహణ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం సాయంత్రం అమ్మవారి తేపోత్సవం జరుగుతుందని ఆయన అన్నారు. కోనేరు వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులు వీక్షించేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలీసు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకున్నారని రద్దీ నేను నియంత్రించి ఆ లైన్ లో వచ్చేందుకు వారి సహాయ సహకారాలు అందించినందుకు మరియు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం ఆలయంలోనూ కిక్కిరిసిన జనంతో కిటకిటలాడిపోయింది. మంగళవారం పెడన పెడన పట్ల పురవీధులలో అమ్మవారు ఊరేగింపు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

## పిజిఆర్ఎస్ లాగిన్లో వచ్చిన అర్జీలను...
# జాప్యం లేకుండా వెంటనే చూడాలి

### రెవెన్యూ సదస్సుల్లో వచ్చే అర్జీల పరిష్కార శాతం పెంచాలి:జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు డిసెంబరు 23 సూర్య న్యూస్ :** పిజిఆర్ఎస్ లాగిన్లో వచ్చిన అర్జీలను జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు వెంటనే చూడాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని, ఎట్ టు వ్యూ ఉండకుండా చూడాలన్నారు. శాఖల వారీగా సర్వే శాఖలో 113, రెవెన్యూ లో 55, ఏపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లో 16, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో 2, కార్మిక శాఖలో 2, సివిల్ సప్లైస్, కొ-ఆపరేటివ్ అండ్ కొఆపరేటివ్ సొసైటీస్, బిసి, మైనారిటీ, ట్రైబల్ సంక్షేమం శాఖలో ఒక అర్జీ చొప్పున లాగిన్ లో చూడకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు. అదే విధంగా ఆఫీసర్ల వారీగా మండల సర్వేయర్ కర్నూలు లాగిన్ లో 40, మండల సర్వేయర్ వెల్దుర్తి లాగిన్ లో 24, కృష్ణగిరి తహశీల్దార్ లాగిన్ లో 18, మండల సర్వేయర్ ఆలూరు లాగిన్ లో 15, సి.బెళగల్ తహశీల్దార్ లాగిన్ లో 12, వార్డు అమెనిటీస్ సెక్రటరీ, ఖండేరి-2 లాగిన్ లో 11, మండల సర్వేయర్ కృష్ణగిరి లాగిన్ లో 10, హాలహర్వి తహశీల్దార్ లాగిన్ లో 9, తహశీల్దార్ హొళగుంద లాగిన్ లో 6, మండల సర్వేయర్ పెద్ద కడుబూరు లాగిన్ లో 5, మండల సర్వేయర్ గోనెగండ్ల లాగిన్ లో 4, ఆదోని తహశీల్దార్ లాగిన్ లో 4, మండల సర్వేయర్ గూడూరు లాగిన్ లో 3, మండల సర్వేయర్ హాలహర్వి లాగిన్ లో 3, తుగ్గలి తహశీల్దార్ లాగిన్ లో 3, డిప్యూటీ కమీషనర్, కార్మిక శాఖ లాగిన్ లో 2, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రర్, కర్నూలు లాగిన్ లో 2, మండల సర్వేయర్ మద్దికెర



లాగిన్ లో 2, గూడూరు తహశీల్దార్ లాగిన్ లో 4 వ్యూ చెయ్యకుండా పెండింగ్ ఉన్నాయన్నారు.. ఎట్ టు వ్యూ అంశం మీద సిఎంఓ కార్యాలయం నుంచి సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా రీఓపెన్ అర్జీలు కర్నూలు ఆర్డీఓ లాగిన్ లో 7, పత్తికొండ ఆర్డీఓ లాగిన్ లో 5, ఆదోని ఆర్డీఓ లాగిన్ లో 4, ఈఓ పంచాయతీ రాజ్ లో 3, డిఐజి కర్నూలు వద్ద 3 పెండింగ్ ఉన్నాయని, వాటికి సరైన హియరింగ్ చేసి క్లియర్ చేయాలన్నారు.రెవెన్యూ సదస్సులకు సంబంధించి పరిష్కార శాతంలో పురోగతి సాధించాలన్నారు. ఆదోనిలో 2, కర్నూలులో 54, పత్తికొండలో 11 మాత్రమే పరిష్కరించారని, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వాటిలో చేయగలిగేవి వెంటనే చేయాలని, పరిష్కారానికి సమయం పట్టే అర్జీలను ప్రణాళిక తయారు చేసి వాటిని త్వరితగతిన పరిష్కారం చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే సుమారు 5వేల అర్జీల వరకు వచ్చాయని అన్నింటినీ ఒకేసారి చేయడం వల్ల అర్జీల పరిష్కారంలో నాణ్యత లోపించే అవకాశం ఉంటుందని, అలాకాకుండా చిన్న చిన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ప్రైమరీ అగ్రికల్చర్ కొ-ఆపరేటివ్ సొసైటీ సభ్యుల వివరాలను సచివాలయ సిబ్బంది పరిశీలించి వారి ఈ-కెవైసి డేటాను వెరిఫై చేసి పరిశీలించాలన్నారు. పంచాయతీకి ఆస్తులు (ఎ, బి, సి రిజిష్టర్ల)లో ఉన్న వాటిని పంచాయతీ సెక్రటరీ, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ద్వారా క్యాప్చర్ చేయించాలని తహశీల్దార్లు, ఎంపిడిఓలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా హౌస్ టు హౌస్ ద్వారా అందర్నీ మ్యాప్ చేయడంతో పాటు ల్యాండ్ కు మిస్ కాకుండా వాటిని కూడా మ్యాప్ చేయాలని విఆర్ఓలు, సచివాలయ సిబ్బందితో మ్యాప్ చేయించాలన్నారు. రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించుకొని అందరూ సర్వేలో అందరూ మ్యాప్ అయ్యేలా చూడాలన్నారు.

**కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు...** గత వారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల కోసం కూర్చోవడానికి కుర్చీలు, త్రాగడానికి త్రాగు నీరు ఏర్పాటు చేశారు.. అదే విధంగా అర్జీదారులు తీసుకొచ్చే అర్జీలను సరైన ఆప్షన్ లో నమోదు చేయడానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెఆర్సిసి, తహసీల్దార్ రామాంజనమ్మ ను నియమించారు.. తద్వారా కంప్యూటర్ ఆపరేటర్లకు అర్జీలను నమోదు చేయడంలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకున్నారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిరంజీవి, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నాయకుడు జగ్జీత్ సింగ్
# ప్రాణాలను కాపాడాలి

### ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేతను ఆపాలి
### ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 23 సూర్య న్యూస్** ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణిచివేతను ఆపాలని, రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ప్రాణాలను కాపాడాలని




ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు మాట్లాడుతూ ఎన్డీఏ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన సూత్రాలు కట్టుబడి ఉండకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. రైతు నాయకుడు జగదీత్ సింగ్ ప్రాణాలను కాపాడేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులకు అణిచివేత భాష్ప వాయువు ప్రయోగాలు ఆపాలన్నారు. గత 21 రోజులుగా లగ్గర్ జైల్లో ఉన్న రైతులందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ మరియు నేషనల్ కోఆర్డినేషన్ పాలసీలను ఉపసంహరించుకోవాలని తెలిపారు. కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం అనేది మూడు వ్యవసాయ చట్టాలను దొడ్డిదారిన అమలు చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఆహార సబ్సిడీపై నగదు బదిలీ ప్రోత్సహించడం ద్వారా ఎఫ్సిఐ ని నిర్వీర్యం చేయడం దారుణమని తెలిపారు. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే అన్ని రైతు సంస్థలతో చర్చలు జరపాలని 2021 డిసెంబర్ 9 నాటి లేఖలు అంగీకరించిన విధంగా పెండింగ్లో ఉన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దారెడ్డి ,నాగేంద్ర ,ఈరన్న, ఎల్లప్ప, రాముడు నరసింహులు ,శ్రీనివాసులు, బంగారప్ప,ఐ ఎఫ్.టి యు నాయకులు రామలింగ, మెషేక్, దుర్గప్ప, జయరాజు, యూసఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు
# ప్రత్యేక డ్రైవ్ విస్తృతం

**పాడేరు డిసెంబర్ 23 సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గం సభ్యత్వ నమోదు ప్రత్యేక డ్రైవ్ విస్తృతం చేస్తుంది. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో సభ్యత్వ నమోదు కొరకు కార్యవర్గం విస్తృతంగా పర్యటించి అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,





ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఉద్యోగులందరూ రెడ్ క్రాస్ సొసైటీ లో సభ్యత్వం తీసుకుని సహకరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకొని సొసైటీ కి తమ వంతు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థినిలకు ఆరోగ్య భద్రత వారి లక్ష్య సాధన తదితర అంశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అలాగే రక్తపు నిలువలు పూర్తిగా లేకపోవడంతో జిల్లాలోని రోగులకు అత్యవసర పరిస్థితుల్లో మైదాన ప్రాంతాలకు కేజీహెచ్ లో తరలించే పరిస్థితి నెలకొందని దానిని అధిగమించేందుకు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. అత్యవసర పరిస్థితిలో శుక్రవారం స్థానిక కాఫీ హౌస్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం దానం చేసి సహకరించాలని కోరారు. అంతకముందు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలిసి గతంలో మాదిరిగానే రెడ్ క్రాస్ కార్యకలాపాలకు సహకరించాలని విన్నవించారు. దానికి ప్రాజెక్టు అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి గౌరీ శంకర్, కోశాధికారి పి సూర్యారావు, జిల్లా కోఆర్డినేటర్ వి లోహితస్, కార్యవర్గ సభ్యులు టి ప్రసాద్ నాయుడు, సంజీవరావు, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు

### ఇంటి నిర్మాణ నమూనకు భూమి పూజ- ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ డిసెంబర్ 23 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలోని అర్హులైన వారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని అధికారుల పర్యవేక్షణ మేరకు ఇందిరమ్మ ఇల్లు వస్థాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. సోమవారం బయ్యారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణ నమూనా కు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య భూమి పూజ చేసి,శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని పేదలు,బడుగు ,బలహీన వర్గాల వారు ఇంటి నిర్మాణం కోసం 70,80 గజాల స్థలం ఉండాలని అన్నారు.ఇంటి నిర్మాణమునకు నోచుకోని వారు, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు 5 లక్షల రూపాయలతో నాలుగు విడతలుగా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా, ప్రభుత్వనికి చెడ్డ పేరు రాకుండా హౌసింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు ప్రారంభించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందాలని కోరారు.అనంతరం మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో రామచంద్రాపురం




రోడ్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులనుంచి సాధక బాధకాలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో సుమారుగా పదివేల బస్తాలు కాంటాలు నిర్వహించిన గన్ని బస్తాలను సంబంధిత జిల్లా అధికారులు మిల్లర్లకు ఆర్ఓఆర్ ఇచ్చి జాప్యం లేకుండా,ధాన్యం తరలించాలని,లేని ఎడల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గిడ్డంగిలో ధాన్యం డంపు చేయాలని సూచించారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫోన్ ద్వారా ఆదేశించారు.దీనితో అధికారులు తక్షణమే ధాన్యం తరలించేందుకు ఏర్పాటు చేస్తామని,జిల్లా జేసి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.అనంతరం,గంధంపల్లి గ్రామంలో డాక్టరేట్ పొందిన కల్పనా దేవిని కలిసి అభినందించారు. అదే విధంగా మృతుడు ఈసం రవి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ రాజయ్య,ఏఈలు జగదీష్, లాల్ సాబ్, మండల తహసీల్దార్ బి. విజయ ,ఎంపీడీవో విజయలక్ష్మి,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి భూక్యా ప్రవీణ్ నాయక్, చెరుకుపల్లి నాగమణి, వెంకటపతి, గణేష్, మంగిలాల్, శ్రీనివాస్, ఉపేందర్,రవి, బాబా,మండా నాగరాజు, మండలంలోని గ్రామ పంచాయతీ ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు తదిరులు పాల్గొన్నారు.

## కన్నకొడుకు ఆచూకీ కోసం తల్లిదండ్రులు

# ఎదురు చూపులు

**బిడ్డ కనిపించకపోతే చావే శరణ్యం తల్లిదండ్రులు ఆవేదన**

**పాడేరు డిసెంబర్ 23 సూర్య న్యూస్:** కన్నకొడుకు ఆచూకీ కోసం తల్లిదండ్రులు ఎదురుచూస్తూ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా. ఈ హృదయ విదారక సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు చోటుచేసుకొంది. బిడ్డ కనిపించకపోతే చావే శరణ్యం అంటూ తల్లిదండ్రులు వంతల .సత్యనారాయణ, రేణుక కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు ఆవేదన చెందుతున్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... మా కుమారుడు కొయ్యూరు ఏ పి గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నడని, కనిపించ కుండ పోయిన విషయం పేపర్స్ లో చూసి మత్రమే తెలుసుకొన్నమని, వెంటనే పాఠశాలకు వెళ్లి పాఠశాల యాజమాన్యనికి నిలదీస్తే మాకు కూడా పూర్తిగా తెలియదని , కాగా రకరకాల అలవాట్లు మీ అబ్బాయికి ఉందని దాని కరణంగానే బయటికి వెళ్లి పోయాడని చెప్పారు. అప్పటి నుండి నేటికీ 15 రోజులు కావస్తున్నా ఆచూకీ లభ్యం కాలేదని, అన్ని చోట్ల వెతుకుతూనే వున్నామని, పాఠశాల యాజమాన్యం మా అబ్బాయి కి కొట్టబట్టే ఎటో వెళ్ళిపోయి వుంటాడని అన్నారు. ఎప్పటి వరకు పాఠశాల సిబ్బంది సిబ్బంది గాని,ప్రభుత్వ యంత్రాంగం గాని తమ కుమారున్ని ఆచూకీ కోసం ప్రయత్నం చేయలేదని, మా కుమారునికి చూపకుంటే మాకు చావే శరణ్యం అంటూ కన్నీటి పర్యాంతమయ్యారు. ఇప్పటికైనా పాఠశాల యాజమాన్యం,ప్రభుత్వ అధికార్లు వెంటనే స్పందిస్తూ మా కుమారుని ఆచూకీ కనుగొని మాకు వెంటనే అప్పగించాలని కోరారు. లేదంటే కొయ్యూరు గురుకుల పాఠశాల ఆవరణ ముందు ఆత్మ హత్య చేసుకుంటామని అన్నారు.




## ఆర్ఎంఎస్ మూసివేతను నిలిపివేయాలని

# డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్తాం

**ఎన్డీఏ ప్రభుత్వం ఏ ఉద్యోగస్తుడికి అన్యాయం చేయదు**
**15 రోజులుగా దీక్ష చేస్తున్న ఆర్ఎంఎస్ ఉద్యోగులు**
**సంఘీభావం తెలిపిన గుంతకల్లు నియోజకవర్గం**
**జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ**

**గుంతకల్లు డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** గుంతకల్లు పట్టణం స్థానిక మోదీనాబాద్ ఆర్ఎంహెచ్ కార్యాలయం నందు గత 15 రోజులుగా ఆర్ఎంఎస్ కార్యాలయం మూసివేత నిలిపివేయాలని దీక్షలు చేస్తున్న ఉద్యోగస్తులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠ మరియు జనసేన మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం, జనసేన నాయకులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుండి గుంతకల్లు పట్టణంలో సేవలందిస్తున్న ఆర్ఎంఎస్ కార్యాలయం ఇక్కడున్న ప్రజలందరికీ భావోద్వేగంతో కూడుకున్నదని కార్యాలయం మూసివేత ఆలోచన ప్రభుత్వము మరియు అధికారులు మరొకసారి పునర్ పరిశీలన విషయమై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని ముఖ్యంగా గుంతకల్లు ఆర్ఎంఎస్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్లో అతి పురాతన మరియు ప్రధాన మేల్ ఆఫీసుల్లో ఒకటని, ఈ కార్యాలయం నిర్వహణకు కావాల్సిన శాశ్వత భవనాలు, వసతి మరియు పోస్టల్ క్వార్టర్స్ ఉన్నాయని, ప్రధానంగా గుంతకల్లు రైల్వే జంక్షన్ దక్షిణ భారతదేశంలోనే ప్రధానమైనది ఇక్కడి నుండి దేశం మొత్తం వెళ్లడానికి కనెక్టివిటీ ఉందని కావున ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని ఆర్ఎంఎస్ కార్యాలయం మూసివేత నిలుపుదలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడంలో స్థానిక నాయకులుగా మా వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ఉద్యోగస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన గుంతకల్లు మండల అధ్యక్షుడు కురుబ పురుషోత్తం ,జనసేన సీనియర్ నాయకులు కసాపురం నంద, గాజుల రాఘవేంద్ర, సుబ్బయ్య, వెంకటేష్, సుంకర నాగరాజు, ధోనిముక్కల విజయ్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## నా ఇంటి వాచ్ మెన్ గా

# పనిచేసేవా బంగారు రెడ్డి

**కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి**

**ప్రొద్దుటూరు డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** నా ఇంట్లోకి డబ్బు వెళ్తే బయటికి రాదని స్థానిక మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి అనడం హాస్యాస్పదమని,నా ఇంటి వద్ద వాచ్ మెన్ గా పనిచేశాడు, కాబట్టి ఆయనకు తెలిసి చెపు తున్నాడు భావించాలని అని కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అవినీతికి నిలువుటద్దం అయిన బంగారు రెడ్డి ఆయన బావ మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మరో బావ కిరణ్ రెడ్డి ముగ్గురు కలసి అవినీతి పథకాలు వేసి దోచుకున్నారని అన్నారు. తను కాలేజీ రోజు నుంచి మీలాంటి వాళ్లను చాలామందిని ఎదుర్కొన్నాను అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి వ్యక్తులను ల%శ్రీ%సైతం ఎదుర్కొన్నానని ఆయన ముందు నువ్వు ఎంత నీవు అన్నారు. నన్ను తప్పు పట్టేవాడివా అని ప్రశ్నించారు. నాకు ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు రుజువు చేయగలిగితే మేము దేనికైనా సిద్ధం. నాకు కులాయికి కనెక్షన్ కు పది లక్షల రూపాయలు ఇచ్చారని ఆరోపిస్తున్నావు అదే ఆరోపణలు ఆ పది లక్షలు ఇచ్చిన వ్యక్తితో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చెయ్. అప్పుడు నా ప్రజలు నమ్ముతారు అంతేగాని నీ ఉనికి కోసం నాపై అవగాహనాలు వేయడం అసత్యారోపణ చేయడం తప్పు నేను పది రూపాయలకు ఉచిత భోజనం పది రూపాయలకు భోజనం ఏర్పాటు చేసింది ప్రజలందరికీ తెలుసు, కొన్ని లక్షల మంది భోజనాలు చేశారు. అటువంటిది నేను చందాలు సేకరించాలని ఆరోపించడం ఎంత మాత్రం సహించలేదు అన్నారు. ఈసమావేశంలో జంబాపురం రామాంజుల రెడ్డి,వంగనూరు మురళీధర్ రెడ్డి, వెల్లాలా భాస్కర్, మునీర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం పి జి ఆర్ ఎస్ – మీ కోసం

## ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కారం :ఆర్డీవో కృష్ణ నాయక్

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్23సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 5 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తు దానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. కోరుకొండ మండలం, కాపవరం గ్రామానికి చెందిన కొండేటి వరలక్ష్మి అనే మహిళ తమ గ్రామ సర్వేనెంబర్ నందు 40 సెంట్ల భూమి డి ఫారం పట్టా తన భర్త కొండేటి భీమరాజు



పేరున ఇచ్చి ఉన్నారని, తన భర్త చనిపోయినందున భార్యగా తన పేరున ఆన్లైన్ చేసి పాస్ పుస్తకం ఇప్పించవలసినదిగా దరఖాస్తు నందు కోరి ఉన్నారు. సీతానగరం, పురుషోత్తపట్నం కు చెందిన వై. రమణ రావు అనే వ్యక్తి తన భూమి రికార్డులలో ఫామ్ 22%ఋ% తొలగించవలసినదిగా కోరుతూ దరఖాస్తు నందు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం, జాంపేట కు చెందిన కే. లక్ష్మి అనే మహిళ తనకు ఎటువంటి నివాసం లేనందున ఇండ్ల స్థలం ఇప్పించవలసినదిగా కోరుతూ దరఖాస్తు చేసుకుని ఉన్నారు. గోకుల్ నగరానికి చెందిన ఏ. ఉమా శంకర్ తమ క్యాస్ట్ సర్టిఫికెట్ నందు బిసి–డి నుండి బీసీ ఏ కు మార్చవలసినదిగా కోరుతూ దరఖాస్తు చేసుకుని ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**మహానంది డిసెంబర్ 23 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ సిధిన్ సాముయెల్ , ప్రిన్సిపల్ జీనా బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల మిషన్ ఫాదర్ డిపిన్.కె.డానియల్ హాజరయై ఆయన మాట్లాడుతూ కరుణామయుడైన యేసు ప్రభువు లోక రక్షకుడు శాంతి మార్గాన్ని ప్రబోధించారని, మంచి మార్గంలో నడవడం కోసం మార్గం చూపిన వాడిగా ఏసుక్రీస్తును కొనియాడారు. కరస్పాండెంట్ సిధిన్ సాముయెల్ మాట్లాడుతూ..క్రిస్మస్ గొప్పతనాన్ని వివరించారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశానికి ప్రతీకగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని తెలిపారు. శాంతా క్లాస్, దేవదూత వేషధారణతో విద్యార్థి అందరిని ఆకట్టుకున్నాడు. చిన్నారులు క్రిస్మస్ సందేశాన్ని చాటే పలు నాటికలు ప్రదర్శించి సందడి చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, చిన్నారులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**పెడన డిసెంబర్ 23 సూర్య న్యూస్:** ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా మండల కార్యాలయంలో గ్రీవెన్స్ ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చేసేందుకు అన్ని శాఖల అధికారులు ఒకే చోట కూడి గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాను సారం అన్ని డిపార్ట్మెంట్ల వారు తాసిల్దార్ కార్యాలయం లోనే గ్రీవెన్స్ నిర్వహించాలని తెలపడంతో అన్ని శాఖల అధికారులు పెడన మండల తాసిల్దార్ కార్యాలయానికి విచ్చేశారు. ప్రజల నాలుగు అర్జీలు వచ్చాయి. వాటిని పది రోజులలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే అనిల్ కుమార్,. ఇన్చార్జ్ ఎంపీడీవో జయరావు, సబ్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి హరినాథ్ బాబు, ఏపీఎం శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో మంగళవారం 19 గ్రామాలలో

# రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**కర్నూలు డిసెంబర్ 23 సూర్య న్యూస్** జిల్లాలో మంగళవారం 19 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలంలోని ఎర్రబాడు గ్రామం, నందవరం మండలంలోని గంగవరం గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని కలుగొట్ల గ్రామం,కోసగి మండలం లోని జంపాపురం గ్రామం, కౌతాళం మండలంలోని గుర్రాలు దొడ్డి గ్రామం,మంత్రాలయం మండలంలోని రాచుమర్రి గ్రామం, ఆదోని మండలంలోని బాసర కొడు గ్రామం, సల్కాల కొండ గ్రామము, హొలగుంద మండలంలోని కోగిలతోట గ్రామం,కర్నూలు రెవెన్యూ డివిజన్లో ని ఓర్వకల్లు మండలంలోని పాలకొలను గ్రామం, కల్లూరు మండలంలోని చిన్నటేకూరు గ్రామం, వెల్దుర్తి మండలం లో మల్లేపల్లి గ్రామం, కర్నూలు రూరల్ లోని ఆర్ కొంతలపాడు గ్రామం,పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని తుగ్గలి మండలంలోని లింగనేని దొడ్డి గ్రామం, మద్దికేర మండలములోని బసినేపల్లి గ్రామం, చిప్పగిరి మండలంలోని దేగల హాల్ గ్రామం, ఆస్పరి మండలంలోని ఆస్పరి గ్రామం, హాలహర్వి మండలంలోని నిత్రవట్టి గ్రామం,దేవనకొండ మండలం లోని దేవనకొండ గ్రామం, లలో మొత్తము 19 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.

## రాజానగరం లో ఘనంగా జిఎస్ఎల్

# గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం

**పాల్గొన్న ఎంపీ పురంధేశ్వరి, ఎమ్మెల్యే బలరామకృష్ణులు**

**వైద్య కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం**

**తూర్పుగోదావరి /రాజానగరం డిసెంబర్ 23 సూర్య న్యూస్:** ఆరోగ్యకరమైన సమాజం వైద్య విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. వైద్య విద్యను అభ్యసించి, వైద్య పట్టాలు పొంది ఆయా ప్రాంతాల్లో సేవలు అందించడం ద్వారా ఆరోగ్యకర సమాజానికి యువ డాక్టర్లు దోహదపడాలని ఎమ్మెల్యే సూచించారు. సోమ వారం.. రాజానగరం జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం లో రాజానగరం శాసనసభ్యు బత్తుల బలరామకృష్ణ, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిలు పాల్గొన్నారు. ముందుగా ఎంపి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ నిర్వాహకులు ఎంపీ ఎమ్మెల్యేలను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ వైద్యం మరింత విస్తరించాలన్న ప్రధాన లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలో మరిన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజీల ద్వారా వైద్య విద్యను అభ్యసించి, సంబంధిత సేవలను అందించడానికి యువ డాక్టర్లు సన్నద్ధం కావాలన్నారు. వైద్యాన్ని నిరుపేదల నుండి అన్ని వర్గాల వారికి ఒక సేవగా అందించే విధంగా నేటి యువ వైద్యులు, వైద్య విద్యార్థులు ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి తో పాటు జిఎస్ఎల్ కళాశాల నిర్వాహకులు, కూటమి నేతలు పాల్గొన్నారు.










## ఆధునిక సాంకేతిక విద్యను యువత

# సద్వినియోగం చేసుకోవాలి


**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**


**మణుగూరు డిసెంబర్ 23 సూర్య న్యూస్:** ఆధునిక సాంకేతిక విద్యను స్థానిక యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు రూ.30లక్షలతో నిర్మించిన ఆర్ఓఆర్ ప్లాంట్, సిసి రోడ్లు, ప్రహరీ గోడలను ప్రారంభించి ప్రసంగించారు. మణుగూరులో ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటు కోసం తాను ఎంతో కృషి చేశానన్నారు. ప్రభుత్వ ఐటిఐలో ఉన్న ఐదు కోర్సులతోపాటు, ఏటీసీ పరిధిలో మరో ఆరు కొత్త కోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏటీసీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆధునిక కోర్సుల వలన యువతకు మరింత ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ ప్లాంట్ సక్రమంగా మైంటైన్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవన సముదాయాన్ని పరిశీలించారు. పనుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ బదుగు ప్రభాకర్, ఎంపీడీవో టీ శ్రీనివాసరావు, ఎంఈఓ స్వర్ణ జ్యోతి, ఐ యాం టి సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, సామ శ్రీనివాస్ రెడ్డి, వెలగపల్లి జాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐటిఐ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆగిపోయిన రైల్వే వంతెన పూర్తి చేయండి- ఎమ్మెల్యే కాలువ

**రాయదుర్గం డిసెంబర్ 23 సూర్య న్యూస్** రైల్వేకు సంబంధించి వివిధ సమస్యలను పరిష్కరించాలని రైల్వే సహాయమంత్రి వి .సోమన్నను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కోరారు. సోమవారం ఉదయం తుమకురులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమన్నను కలిసిన కాలవ ఈ మేరకు వినతి పత్రాలు సమర్పించారు. ప్రధానంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో రాయదుర్గం పట్టణంలో అనంతపురం, కనేకల్లు రహదార్లపైన రెండు రైల్వే వంతెనల పనులను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు,ప్రస్తుతం అవి అసంపూర్ణంగా ఉన్నాయన్నారు . రాయదుర్గం నుంచి అనంతపురం, కనేకల్లు మార్గాల్లో నిలిచిపోయిన వంతెనలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. రాయదుర్గం నుంచి బళ్లారికి నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని చదం సమీపంలోని రైల్వే గేట్ వద్ద నూతన వంతెన నిర్మాణం అవసరముందన్నారు. దీనివల్ల ఆ మార్గంలో రాకపోకలు నిరంతరాయంగా సాగేదానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే మరో ముఖ్యమైన రాయదుర్గం – గుమ్మఘట్ట





రహదారిలో పట్టణ శివార్లలో మరో వంతెనను నిర్మించాలని కాలవ కోరారు, అత్యంత వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గంలో వేలాది కుటుంబాలు గార్మెంట్స్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ఇక్కడ తయారవుతున్న రెడీమేడ్ దుస్తులు దేశ వ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయన్నారు. గార్మెంట్స్ రంగ పురోగాభివృద్ధికి ఎగుమతుల్లో వేగం పెరిగేలా ఈ ప్రాంతం మీదుగా వెళుతున్న యస్వంతపూర్ – టాటానగర్, మైసూరు – వారణాసి, యశ్వంతపూర్ – జైపూర్ రైళ్లను రాయదుర్గం స్టేషన్లో ఆగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కేంద్ర సహాయ మంత్రి సోమన్నను కాలవ శ్రీనివాసులు కోరారు.

సూర్య



# జర్నలిస్ట్ లకు క్రీడలు అవసరం

**: కడప ఎంపీ అవినాష్ రెడ్డి**

**పులివెందుల డిసెంబర్ 23 సూర్య న్యూస్:** నిత్యం సంఘర్షణ తో కూడిన వృత్తిలో ఉన్న జర్నలిస్ట్ లకు మానసిక ప్రశాంతత కోసం క్రీడలు అన్ని విధాలుగా ఉపయోగపడతాయని



కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. పులివెందుల ఆర్.అండ్.బి అతిథి గృహం లో జరిగిన జేశాప్ కడప జిల్లా మహాసభ కు ముఖ్య అథిది గా హాజరయ్యారు. భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేషం లో ఆయన మాట్లాడుతూ జిల్లా లో జరిగే జర్నలిస్ట్ క్రీడా కార్యక్రమాలకు తాను, వైసీపీ పార్టీ నాయకత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామని తెలిపారు. యూనియన్ లకు అతీతంగా జేశాప్ క్రీడా జర్నలిస్ట్ లకు వేదిక గా ఉండటం అభినందనీయం అని ఆయన అన్నారు. జర్నలిస్ట్ లకు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లు నిర్వహించిన సందర్భంలో వైయస్ అవినాష్ రెడ్డి పాత్ర మరమలేమని జేశాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి పెర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పులివెందుల మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ చిన్నప్ప, హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్ తో పాటు జేశాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

**జేశాప్ నూతన కమిటి ఎన్నిక...** జేశాప్ కడప జిల్లా నూతన కమిటి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా అనంతపురం జిల్లా వెంకటరెడ్డి వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శి విజయ్ చేతుల మీదుగా సభ్యత్వ నమోదు ను ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు గా సురేంద్ర యాదవ్ 10టీవీ, ప్రధాన కార్యదర్శి గా మిట్టా మాధవరెడ్డి సాక్షి, గౌరవ అధ్యక్షులు గా మధుసూదన్ రెడ్డి, ఆర్గనైజేషన్ కార్యదర్శి గా కిరణ్ నిరంజన్ కుమార్, కోశాధికారి గా సునీల్ కునార్, ఉపాధ్యక్షులు గా ప్రభంజన్ రెడ్డి కొండాపురం, మారుతి ప్రసాద్ పులివెందుల, సహాయకార్యదర్శులు గా రాంప్రసాద్, సురేంద్ర తో పాటు కార్యవర్గ సభ్యులు గా శేషు పులివెందుల, రాము జ్యోతి న్యూస్ పులివెందుల, రాజు 10టీవీ పులివెందుల, మరో ఇద్దరిని ఎన్నుకున్నారు.

# విద్యుత్ చార్జీ లు పెంపుదలకు నిరసన

**గన్నవరం డిసెంబర్ 23సూర్య న్యూస్** ఈనెల 27న విద్యుత్ కార్యాలయం ఏఈ కి అర్జీలు ఇద్దం గ్రామానికి ఇద్దరు చెప్పిన పాల్గొనండి గన్నవరం జడ్పిటిసి అన్నవరపు




ఎలిజిబెత్ రాణిపిలుపునిచ్చారు ఈనెల 27 తేదీ ఉదయం 11 గంటలకు గన్నవరంలోని విద్యుత్ ఏఈ కి అర్జీలు ఇ ద్దరమ్మని గన్నవరం జడ్పిటిసి అన్నవరపు ఎలిజిబెత్ రాణి. విజయవాడ రూరల్ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు శీలంరంగారావు తో కలిసి గన్నవరం నియోజవర్గం కార్యాలయంలో వాల్ పోస్టర్ విడుదల చేతు ఇద్దరు పిలుపు ఇచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పంపు ద్వారా రాష్ట్ర ప్రజలకు ఏకంగా 15.485 కోట్ల భారాన్ని మోపుడం దుర్మార్గమని అన్నారు దీనికి నిరసనగా వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆవిష్కరించారు.

### అయ్యప్ప మాల దీక్ష ధారులకు మైనార్టీ నాయకుడు ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం

**పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ బీకే పార్థసారథి**

**గోరంట్ల డిసెంబర్ 23 సూర్య న్యూస్** పట్టణం లోని బస్టాండ్ నందు గల దామర ఒడ్డు అయ్యప్ప శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం నందు ముస్లిం మైనారిటీ యువ నాయకుడు



ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో అ య్యప్ప స్వాములకు బిక్ష మరియు పూజా కార్యక్రమం ఏర్పాటు చేశారు, ముఖ్యఅతిథులుగా హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థ సారథి మరియు కుమారుడు బి కే సాయి కళ్యాణ్ లు పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు, అనంతరం ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని అడగగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో నేను అసెంబ్లీ సభ్యుడిగా ఉన్నప్పుడు 8 లక్షల రూపాయలు కేటాయించాను, మళ్లీ ఈరోజు ఆలయ అభివృద్ధి కోసం 10 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు, తరువాత ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు,అలాగే ఉమర్ ఖాన్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు, ఈ కార్య క్రమంలో పార్ల మెంటు కార్యదర్శి దేవా నరసింహులు,మండల కార్య దర్శి బోర్ వెల్ అశ్వర్థ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సుబ్బరాయుడు,వెంకట రంగా రెడ్డి ,మాజీ వార్డు సభ్యులు శ్రీనివాసులు, వెంకట రంగారెడ్డి , రవీమోహన్,ఏస్ వి నారాయణ,జనార్ధన్ రెడ్డి ,అమానుల్లా,లక్ష్మీ నరసు,ఫయాజ్,నరేంద్ర రాయల్ ,మణిశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పులివెందులకు వైఎస్ జగన్

**పులివెందుల డిసెంబర్ 23 సూర్య న్యూస్:** నేటి నుంచి నాలుగు రోజుల పాటు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ కడప జిల్లా లో



పర్యటించనున్నారు. మంగళ వారం ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని ది వంగత వైయస్.రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద నివాళు లర్పిస్తారు, అనంతరం ప్రేయర్ హాల్‌లో జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు.ఆ తర్వాత కడప నియోజకవర్గ నాయకులతో సమావేశమవుతారు, సమావేశం అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు ఇడుపులపాయ నుంచి పులివెందుల బయలుదేరి వెళ్ళి రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారు. బుధవారం ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు, ఆ తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు తాతిరెడ్డిపల్లిలో రామాలయాన్ని ప్రారంభించిన అనంతం పులివెందుల చేరుకుని రాత్రికి బస చేస్తారు.గురువారం పులివెందుల క్యాంప్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు పులివెందుల విజయా గార్డెన్స్‌లో జరగనున్న వివాహానికి హాజరవుతారు, అనంతరం బయలుదేరి బెంగళూరు వెళతారు.

# వినూత్న ఉత్పత్తులు రైతులకు లాభాలు

**సి.బెళగల్ డిసెంబర్ 23 సూర్యన్యూస్ :** మండలం లో ని పలుకుదొడ్డి, గుండ్రేవుల గ్రామాల రైతు అవగాహన సదస్సు లో పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి.రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార పెర్కొన్నారు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ CMS, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ II, టర్బో II, కెజిఫ్ 6, రోషిని, ఉజ్వల్ II, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5




అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (Z33+S15), అవనీ న్యూట్రిసోల్ ( కె ఎంఎస్ -22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జి.ఎం శ్రీనివాస రెడ్డి,మరియు ఏ ఎస్ ఎం. లింగన్న, ఎఫ్ ఏ. నాగేష్,గిడ్డయ్య, కె. కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

**NHRC సభ్యులు పెనుకొండ ఆర్డీవోకు వినతి**

**పెనుకొండ డిసెంబర్ 23 సూర్య న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా వాస్తవ వార్తా కథనాలు రాస్తున్న జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తిస్తూ వారిపై దాడులకు దిగుతున్న వ్యక్తులు ఎవరైనా సరే



అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ నెల 20వ తారీకు శుక్రవారం సోమందేపల్లిలో ఒక విలేకరిపై దురుసుగా ప్రవర్తించిన శివ ప్రసాద్, వైసీపీలో లుకలుకలు అనే వార్త వ్రాసినందుకు వందల సమక్షంలో దురసగా ప్రవర్తించిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు విలేఖరి,అటువంటి వ్యక్తుల పై అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా సరే పాత్రికేయులపై దాడులు జరిగితే ప్రభుత్వం వెంటనే స్పందించి అటువంటి వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు పెనుకొండ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్, రాయలసీమ వైస్ ప్రెసిడెంట్ నంజుండ, శ్రీ సత్యసాయి జిల్లా చైర్మన్ రాజేష్ ఖన్నా, పెనుకొండ మండల ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

**అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**

**హిందూపురం డిసెంబర్ 23సూర్య న్యూస్** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. ఇటీవల మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం అదనపు జిల్లా జడ్జి బహుమతుల అందజేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలో జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ, చదువు మానవ మనుగడకు ఎంతో ప్రధానమన్నారు. అదే సమయంలో విద్య ను ఉద్యోగం కోసం కాకుండా విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా ప్రతి విద్యార్థి చట్టాలపై కనీస స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై ఎంతోమంది తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా వెట్టి చాకిరి, బానిసత్వం వంటి సాంఘిక దురాచారాలను కూడా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థాయికి చేరుకొని సమాజాభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యం అందించాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవడం వల్ల బాల్య వివాహాలను అరికట్టడం, ర్యాగింగ్ కు పాల్పడితే చోటుచేసుకుని దుష్పరిణామాలు తదితర అంశాలపై అవగతం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్.డి .జి.ఎస్ కళాశాలలో విజేతలుగా నిలిచిన షమీం తాజ్, నందిని, హేమలత, పావని, ముబారక్, అంజలీలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలలో విజేతలుగా నిలిచిన మానస, జయలక్ష్మి, లావణ్య, బిందు, పూజిత, పల్లవి లకు బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు సుదర్శన్, కళావతి, సంతోషి కుమారి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ బాబు, ఆయా కళాశాల అధ్యాపకులు అనిల్, పద్మజ, హిమబిందు, లోక్ అదాలత్ సిబ్బంది శారద, తదితరులు పాల్గొన్నారు.

### సెయింట్ డిపోలో కాలేజీలో

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**శాంతి సహనానికి ప్రతీక క్రిస్ట్ మస్ ఫాదర్ రోబిన్**

**ఏలూరు డిసెంబర్ 23 సూర్య న్యూస్** ఏలూరు సమీపంలోని దుగ్గిరాలలో గల సెయింట్ డి పాల్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ రోబిన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన




మాట్లాడుతూ శాంతి, సహనానికి ప్రతీక క్రిస్టమస్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపించిన సన్మార్గంలో నడుస్తూ ప్రాణుల పట్ల శాంతి, దయ, సహనంతోజీవించాలన్నారు. కరుణామయుడు అయిన ఏసుక్రీస్తు శాంతి మార్గాన్ని ప్రబోధించారని, మంచి మార్గంలో నడవడం కోసం మార్గం చూపిన వానిగా అభివర్ణించారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఏసుక్రీస్తు చూపిన మార్గానికి ప్రతికగా నిలుస్తుంద న్నారు. అనంతరం భారీ కేకును కట్ చేసి స్వీట్లను పంచారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన యేసుక్రీస్తు జన్మదిన కళాకృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేడుకలలో కళాశాలకు చెందిన ఫాదర్లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### గొల్లపూడిలో మౌలిక వసతుల కల్పనకు

# ప్రభుత్వం కృషి

**సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**


**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 23 సూర్య న్యూస్** గొల్లపూడిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తునట్లు మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు



పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి రామరాజ్య నగర్, అట్కిన్ సన్ స్కూల్ ఏరియాలో సిమెంట్ రహదారుల నిర్మాణానికి శాసనసభ్యులు కృష్ణప్రసాదు సోమవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వ పాలనలో పల్లెలు ప్రగతి బాట పడుతున్నాయన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనలో రహదారుల అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకో లేదన్నారు. దాని కారణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు నానా అవస్థలు పడ్డారన్నారు. కానీ నేటి కూటమి ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నిధుల సౌలభ్యత, సమస్యల తీవ్రతను బట్టి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 23 సూర్య న్యూస్** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస-ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ -ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ -ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35% మరియు 45% సబ్సిడీ పొందవచ్చు అన్నారు.అలాగే టీఎస్ ఐ-పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్, మేజ్ పరిశ్రమలు,





కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

అక్రమంగా రోడ్డుకు అడ్డంగా ఇంటి నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు

# తక్షణమే ఆపాలి

**శ్రీ చౌడేశ్వరి కాలనీ వాసులు పెనుకొండ ఆర్డీవోకు వినతి**

**పెనుకొండ డిసెంబర్ 23 సూర్య న్యూస్** నియోజకవర్గం లోని సోమందేపల్లి గ్రామం లోని నక్కలగుట్ట (చౌడేశ్వరి కాలనీ) లో సచివాలయం రోడ్డు ను అక్రమంగా , దౌర్జన్యంగా వైసీపీ మండల సచివాలయ కన్వీనర్ , సోమందేపల్లి మండల మైనారిటీ సెల్ నాయకుడు ఇమావలి,అనే వ్యక్తి రోడ్డు కు అడ్డంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. తద్వారా కాలనీ వాసులకు రాక పోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.




కావున ఈ నక్కలగుట్ట చౌడేశ్వరి కాలనీ వాసుల సమస్య ను తమరు. దృష్టికి తీసుకొస్తున్నాము,తక్షణమే అక్రమ నిర్మాణంపై సచివాలయానికి,అలాగే హిందూ దేవాలయాలు అయినటువంటి నాగులకట్టకు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా ,అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని రోడ్డు స్థలాన్ని కాపాడాలని సోమవారం 23-12-24 గ్రీవెన్స్ డే సందర్భంగా పెనుకొండ ఆర్ డి ఓ కు అర్జీ ఇవ్వడం జరిగిందని కాలనీవాసులు పేర్కొన్నారు. 11 కెవి విద్యుత్ లైన్ కింద అక్రమంగా నిర్మిస్తున్న వ్యక్తులపై తక్షణం తమరు.వెంటనే చర్యలు తీసుకోవాలని సవినయంగా తమరుకు రెండు చేతులు జోడించి విన్నవించుకుంటున్నామని,చౌడేశ్వరి ( నక్కలగుట్ట )కాలనీ వాసులు, గోపాల్ యాదవ్, ఓబులేసు యాదవ్,ఆచారి, భక్తర్, శ్రీనివాసులు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ /గండేపల్లి డిసెంబర్ 23 సూర్య న్యూస్** మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ గండేపల్లి మండలం మురారి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులుచావా సత్యనారాయణ, చౌదరి తల్లి గంగాభవాని ఇటీవలే మరణించారు. సోమవారం మురారి గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి గంగాభవాని చిత్రపటానికి అంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, అనంతరం తాళ్లూరు గ్రామానికి చెందిన గుడిసె రామిరెడ్డి, పి అనంతలక్ష్మి, సత్యవతి, ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, గోరిజాల వెంకన్న దొర, పాలచర్ల సత్యనారాయణ,గద్దె అబ్బన్న. కోంద్రు అప్పలరాజు, ఉండవల్లి బుల్లిరాజు. అడుసుమిల్లి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి భవిష్యత్తులో జరగబోవు అంశాలపై చర్చ



**పెదన/గూడూరు డిసెంబర్ 23 సూర్య న్యూస్:** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సంగా మధుసూదన్ రావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో మండలంలో జరిగిన అభివృద్ధి అభివృద్ధిపై ఆయనసమీక్షించారు. భవిష్యత్తులో జరగబోయే అంశాలపై విస్తృతస్థాయి చర్చలు కూడా ఎంపీపీ సంగా మధుసూదన్ రావు నిర్వహించారు. ప్రజల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిచ్చుక గంగాధర్, ఇంచార్జ్ ఎంపీడీవో బి. రాజేశ్వరి, డిప్యూటీ తాసిల్దార్ సాయి, డి సి చైర్మన్ పోతన స్వామి, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రోద్భలంతో...

## పెద్దహ్యాట గ్రామ ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు

**హొలగుంద డిసెంబర్ 23 సూర్య న్యూస్:** మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రోద్భలంతో ఎస్సీ కాలనీ నందు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు పి ఆర్ ఏ ఈ యమునప్ప,టిడిపి యువ నాయకులు సోమశేఖర్ గౌడ్, రాచయ్య స్వామి,బి కే వీరేష్, మాల మహానాడు నాయకులు వీరభద్ర,పంచాయతీ సెక్రెటరీ నాగరాజు లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో సుమారు 75 సంవత్సరాలైనా కూడా రోడ్లు నిర్మించలేదనీ, అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ వీరభద్ర గౌడ్ సహకారంతో గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ ఏర్పడిందని వారు అన్నారు. అలాగే వారికి అధికారులకు, కాలనీవాసులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు, గతంలో ఎంతో మంది నాయకులు అధికారులకు కోరినా, పట్టించుకోలేదని, నేడు కూటమి ప్రభుత్వం తమ కాలనీకి సిసి రోడ్లు నిర్మించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్ శివ, గ్రామస్థులు రాము, మల్లి, శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట /ఆత్రేయపురం డిశంబర్ 23సూర్య న్యూస్ :** నేషనల్ హైవే నుండి ముమ్మిడివరప్పాడు మీదుగా వెళ్లే రోడ్డు మరమ్మత్తులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పరిశీలించారు. సంక్రాంతి పండగ నాటికి గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు మరమత్తుల పనులన్నీ పూర్తి చేసి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని సత్యానందరావు అన్నారు. అనంతరం రోడ్డు పనులపై ఆర్ ఎమ్ బి జె ఈ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.



# ఘనంగా జాతీయ రైతుల దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో కొత్తపేట వద్ద రైతుల ఆధ్వర్యంలో రైతు దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశంలో జాతీయ రైతుల దినోత్సవాన్ని హిందీలో కిసాన్ దివస్ అని కూడా అంటారు. రైతు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 న జరుపుకుంటారు. ఆంధ్రప్రదేశ్ లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ఎన్నో పథకాలు తెచ్చి రైతులకు ఉచిత విద్యుత్ ఋణమాఫీ చేసి ఆదుకున్నారనీ అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా రైతుబరోసా కేంద్రాలు అగ్రి క్లినిక్ లు ప్రవేశపెట్టారు. ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ చెల్లించి రైతులకు న్యాయం చేసారన్నారు. భారతదేశ 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్, రైతు నాయకుడు, భారతీయ రైతుల జీవితాలను మెరుగు పరిచేందుకు అనేక విధానాలను ప్రవేశపెట్టారు. ఇది వివిధ కార్యక్రమాలు, డిబేట్లు, సెమినార్లు, క్విజ్ పోటీలు, చర్చలు, వర్క్ షాప్ లు, ప్రదర్శనలు, వ్యాస రచన పోటీలు మరియు విధులు నిర్వహించడం ద్వారా జరుపుకుంటారు.



రైతులు సమాజానికి వెన్నెముక ప్రజలు ఆకలితో అలమటించకుండా మరియు ఆకలితో చనిపోకుండా ఉండటానికి వారు గడియారం చుట్టూ మరియు ఏడాది పొడవునా పని చేసే వారు, కానీ వారు రోజుకు 2 చదరపు భోజనం కోసం కష్టపడుతున్నారు. అందువల్ల, అవగాహనను పెంపొందించడానికి. రైతులకు సహాయం చేయడానికి మరియు సమాజానికి వారు చేసిన కృషికి ప్రతిఫలమివ్వడానికి, ప్రతి సంవత్సరం రైతు దినోత్సవాన్ని జరుపుకుంటారు. అతను రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడు మరియు రైతులు మరియు వారి సమస్యలపై అనేక పుస్తకాలను వ్రాసాడు, వివిధ పరిష్కారాలను వివరిస్తాడు. దేశంలోని రైతుల జీవితాలను మెరుగుపరచడానికి అందువల్ల ప్రభుత్వం 2001 లో చరణ్ సింగ్ జన్మదినాన్ని కిసాన్ దివస్ గా గుర్తించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాశం రంగస్వామి, గోపాల్ రెడ్డి, రామరంగారెడ్డి, వేణు గోపాల్,సుభాష్‌రెడ్డి, ప్రశాంత్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త ఆధార్ కార్డు ను పొందండి

**- ఎంపీడీవో గిడ్డయ్య**



**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 23 సూర్య న్యూస్** ఆధార్ కార్డు లేని చిన్న పిల్లలకు సరికొత్తగా ఆధార్ కార్డును పొందడానికి అవకాశం ఉన్నట్లుగా ఎంపీడీవో గిడ్డయ్య తెలిపారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ ఈనెల24, 26, 28 తేదీలలో చిన్నగొట్టిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధార్ ప్రక్రియ కొనసాగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తప్పులు తడకలు లేని ఆధార్ కార్డు పొందడం కోసం విద్యార్థులు చిన్నపిల్లలు వగైరాలు ఆధార్ కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

## విభరింతలపాడు గ్రామంలో దారుణం

**నిరుపేద ముస్లిం మహిళ పై అత్యాచారానికి వడిగట్టిన నాయకుడు**

**బాధితురాలికి అండగా నిలిచిన మాజీ శాసన సభ్యులు డాక్టర్ జగన్మోహనరావు**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 23 సూర్య న్యూస్** చందర్లపాడు మండలం విభరింతలపాడు గ్రామం లో నిన్న రాత్రి ఇంట్లో వంటరిగా ఉన్న మహిళా పై కొత్త ప్రవీణ్ అనే తెలుగుదేశం నాయకుడు దాడి చేసి అత్యాచార ప్రయత్నం చేసి, అసభ్యకరంగా ప్రవర్తించి, భూతులు తిట్టి. మిమ్మల్ని ఎవరు కాపాడుతారో చూస్తానని బెదిరింపులు చేసాడు. గాయాలపాలైన బాధితురాలు నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ పోలీసులు కు సమాచారం తెలిపిన కానీ ఎవరు స్పందించలేదు. ఈ సమాచారం తెలుసుకున్న నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు బాధితులను అండగా నిలిచారు. బాధితులను పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళ్లి ఫిర్యాదు చేసి నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ రావు మీడియా తో మాట్లాడుతూ నిన్న జరిగిన ఘటనపై పోలీసులు ఇంతవరకు కూడా నిందితుడి పై చర్యలు తీసుకోలేదని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాడాతామని, వారికీ అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు మహిళలకు, రక్షణ కరువైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.





ఎపిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుర్గారావుకి

## మాజీ మంత్రి జవాహర్ పరామర్శ




**తాళ్ళపూడి డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షు లు దున్నా దుర్గారావు తల్లి దున్నా వీరమ్మ (102) శుక్రవారం రాత్రి మరణించారు ఆసమ యంలో మాజీ మంత్రి వర్యులు కె ఎస్ జవహర్ దూర ప్రాంతంలో ఉండడం వల్ల ఈరోజు సోమవారం దుర్గారావును పైడిమెట్టలో వారి గృహంలో పరామర్శించి దుర్గారావు తల్లికి ఘన నివాళి అర్పించారు .

పులివెందుల అభివృద్ధికి

## సహకారం అందించండి

**మున్సిపల్ శాఖ మంత్రితో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**

**పులివెందుల డిసెంబర్23 సూర్య న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేదని, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ను శాసన మండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కోరారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ శాఖ మంత్రిని కలిసి పులివెందుల సమస్యలను వివరించారు. మునిసిపాలిటీలో అనేక ప్రాంతాలలో సరియైన డ్రైనేజీ, సిమెంటు రోడ్లు, త్రాగునీటి సరఫరా సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2019-2024 మధ్య కాలంలో ఆ నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యుడే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నా సరియైన అభివృద్ధికి నోచుకోలేదు. నిధులు మంజూరు చేసినా పనులు చేయడంలో యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందింది. అనేక పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి, కొన్ని ప్రారంభం కూడా కాలేదన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి అత్యవసరంగా ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయవలెనని కోరారు.



## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామిధర్మ కార్యంకు శ్రీకారం

**భక్తుల చెంతకే భగవంతుడుకరపత్రాలు విడుదల**

**గుంతకల్లు డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు మద్దికేర గ్రామంలో జరుగు భక్తుల చెంతకే భగవంతుడు గ్రామశాంతి కోసం ధర్మకార్యం




లోక కళ్యాణార్థం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం మద్దికేర శ్రీ మద్దమాంబ దేవి దేవాలయం నందు 27.12.24 శుక్రవారం మ.3 గం.లకు జరుగును. సాయంత్రం 5. గం.లకు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మరథం ద్వారా రథోత్సవం ఊరేగింపు మహా వైభవంగా గ్రామ పురవీధుల్లో జరుగును. కావున స్వామి అమ్మ వారి భక్తులు గ్రామ ప్రజలు మరియు పల్లె ప్రజలు గ్రామ పెద్దలు యువతీ యువకులుప్రతి ఒక్క కుటుంబం సభ్యులందరూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ప్రార్థిస్తున్నాంఅందరూ ఆహ్వానితులే దేవస్థానం నందు భక్తుల చెంతకే భగవంతుడు కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త తలారి శకుంతలమ్మ, పరశురాముడు, మద్దికేర మాధవ ,చంద్రశేఖర్, వెంకట్ రాముడు ,రాజశేఖర ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు శంకర్ మురారి అర్చకులు నందకిషోర్ స్వామి రాకేష్ స్వామి చెన్నకేశవస్వామి తదితరులు పాల్గొన్నారు. మీ గ్రామాల శాంతి కోసం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం జరిపించుకోవాలనుకున్న భక్తులు ప్రజలుకసాపురం దేవస్థానం నందు సంప్రదించాలని కోరుతూ ఆలయ ఫోన్ నెంబర్లు : 79952 35239, 72073 49991 మాధవసేవయే మహాభాగ్యం సర్వేజనా సుఖినోభవంతు.


# రైతే దేశానికి వెన్నెముక -రాస్ కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం

**అన్నదాతను అన్నివిధాలా ఆదుకుందామంటున్న వైనం**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 23 సూర్యన్యూస్:** రైతే దేశానికి వెన్నుముక అని అలాంటి రైతులను అన్ని విధాలుగా ఆదుకుందామని రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం అన్నారు. సోమవారం రాష్ట్రీయ సేవాసమితి సేవా నిలయం చిన్నగొట్టిగల్లు, పులిచెర్ల, రొంపిచర్ల, యర్రావారి పాళ్యం మండలాలల్లో జాతీయ రైతుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ రైతులు వ్యసాయం కోసం చేస్తున్న కష్టం తోనే దేశంలోని ప్రజలకు ఆహారం లభిస్తున్నదన్నారు. రైతులు ఆనందంగా ఉంటేనే దేశం బాగుంటుందని అన్నారు. రైతులు సంక్షేమం కోసం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం 20 సంవత్సరాలుగా రైతులకు శిక్షణలు ఇవ్వడం ,తక్కువ ఖర్చుతో ఆధునిక పద్ధతులు సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ నీటితో అధిక దిగుబడులను ఇచ్చే కొత్త వంగడాలను పరిచయం చేస్తూ అవగాహన కల్పిస్తున్నదని తెలిపారు. జాతీయ రైతుల దినోత్సవం ను పురస్కరించుకొని పాడి పరిశ్రమ అభివృద్ధికి 140 మందికి రైతులకు 1కోటి 10 లక్షలు సంఘాల ద్వారా అందించడం



రైతుల ఆర్థిక అభివృద్ధికి శుభపరిణామం అన్నారు. రాస్ కె వి కె సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ రైతు లేకపోతే ఈ భూమి మీద జీవరాశులు జీవించలేవన్నారు . రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను మరియు సబ్సిడీలకు సంబంధించిన పథకాలును వివరించడం జరిగింది. సైకాలజీ నిపుణులు చంద్రమౌళి మాట్లాడుతూ డాక్టర్ లేకపోతే వైద్యం లేదు, లాయర్ లేకపోతే



న్యాయం లేదు, పోలీసు లేకపోతే రక్షణ లేదు, టీచర్ లేకపోతే చదువు లేదు, ఇంజనీర్ లేకపోతే కట్టడాలు లేవు, కానీ రైతే లేకపోతే ఈ భూమి మీద మనిషి లేదు అనే విషయాలు తెలిపారు. లక్ష్మమ్మ కు మూడు చక్రాల సైకిల్ బండిని వితరణ చేశారు.

## కరెంటు చార్జీల బాదుడుపై
# వైఎస్ఆర్సీపీ పోరుబాట

పోస్టర్ విడుదల చేసిన పాడేరు శాసన సభ్యులు అల్లూరు జిల్లా అధ్యక్షులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు

**పాడేరు డిసెంబర్ 23సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం విద్యుత్ చార్జీలు పెంచబోమని, అవసరమైతే



తగ్గిస్తామని భూటకపు మాటలు చెప్పి ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేశారు.ప్రజలపై కరెంటు చార్జీలపై మోపిన బారం పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కార్యక్రమాన్ని ఈనెల 27 తేదీన పాడేరు నియోజకవర్గ జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ కార్యాలయనికి ప్రజల తరుపున వెళ్లి విద్యుత్ చార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందజేయుటకు గాను , దానికి సంబంధించి సోమవారం పాడేరు లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు,మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోస్టర్ విడుదల చేసారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి. రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, సర్పంచులు వనుగు బసవన్నదొర,వంతాల రాంబాబు,సోమేలి లక్ష్మణరావు,ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, దూసురు గంగరాజు,తూపురు గంగరాజు, సీనియర్ నాయకులు మినుముల కన్నా పాత్రుడు,శరభ సూర్యనారాయణ, డి పి రాంబాబు, బోనంగి రమణ,కూడ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన
# మీడియా మిత్రులు


**మచిలీపట్నం డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** మచిలీపట్నం లో గత రాత్రి మీడియా మిత్రుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కలెక్టరేట్ ప్రాంగణంలో డిఇఓ కార్యాలయం



హాలు నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ను మీడియా మిత్రులు, క్రైస్తవ సహోదరులు భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో మీడియా మిత్రులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బెరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ సీనియర్ పాత్రికేయులు, రచయిత నంద రామారావు పాల్గొన్నారు. క్రిస్మస్ విశిష్టతను తెలియజేస్తూ కార్యాలయ ప్రాంగణంను అతి సుందరంగా అలంకరించారు. క్రిస్మస్ ట్రీ, నక్షత్రాలు ,రంగురంగుల కలర్ లైట్లు, శాంతా క్లాస్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి. బెరక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ దైవ వాక్యమును ప్రసంగించారు. క్రిస్మస్ పండుగ విశిష్టత అందరికీ తెలియజేస్తూ సందేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం లో క్రీస్తు గురించి ఆయన ఈ లోకము కొచ్చిన కార్యం గురించి పాపులని రక్షించే రక్షకుడిగా ఆయన భూలోకంలో అనుభవించిన శ్రమలను గురించి భక్తులకు వివరించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం, దేవుడు తనకు ఇవ్వబడిన ఆజ్ఞలను పాటించి దేవుని సేవ చేయటం తనకెంతో ఆనందం కలిగించిందని కిరణ్ పాల్ అన్నారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా మంచి కాపరి మినిస్ట్రీస్ కు చెందిన సండే స్కూల్ పిల్లలు , విద్యార్థులు నిర్వహించిన నృత్యం క్రైస్తవులతో పాటు ఇతర మతస్థలను ఆకర్షించింది. మీడియా మిత్రులు నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలు అక్కడ ఉన్న వారందరికీ ప్రశాంతతను కలిగించింది. దైవజనుల ప్రసంగం అనంతరం నృత్యం చేసిన విద్యార్థులకు పిల్లలకు, పలువురు మీడియా సోదరులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయులు చేతుల మీదుగా మీడియా సోదరులు క్రిస్మస్ కేకును కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం క్రీస్తు యేసు రక్షకుని జ్ఞాపకం చేసు కుంటూ క్యాండిల్స్ వెలిగించారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు, స్థానికులు, మీడియా సోదరులు సెమి క్రిస్మస్ వేడుకల విందులో పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మీడియా మిత్రులు దైవప్రసంగీకులు కిరణ్ పాల్ ను సన్మానించారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో మీడియా మిత్రులు, కుటుంబ సభ్యులు,దైవ వర్తమానికులు,పాస్టర్లు, విద్యార్థులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల పోలీస్ స్టేషన్ తనిఖీ నిర్వహించిన ఎస్పీ

**గోరంట్ల డిసెంబర్ 23 సూర్య న్యూస్** గోరంట్ల అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ని సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి .రత్న పోలీస్ స్టేషన్ నీ తనిఖీ నిర్వహించారు. ఈ



సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ ను, లాకప్ గదులను మరియు కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. దొంగతనాలు జరుగకుండా రాత్రివేళలో ముమ్మరంగా పోలీసు గస్తీలు నిర్వహించి ప్రత్యేక నిఘా వేసి నియంత్రించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. మట్కా, గ్యాంబ్లింగ్ పేకాటల కట్టడికి కృషి చేయాలన్నారు. విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామాల్లో ఉంటున్న తాజా పరిస్థితులపై దృష్టి పెట్టి సమస్యలు సృష్టించే వారి పట్ల ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ గారితో పాటు సిఐ బోయ శేఖర్, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో మరియు ముఖ్యమంత్రి
# సహాయ నిధి చెక్కుల పంపిణీ

**తాళ్ళపూడి డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నమరియు తాళ్లపూడి మండలం



మండలం పెద్దేవం గ్రామానికి చెందిన అంబటి దుర్గ %-% 40,028/-, ప్రక్కిలంక గ్రామానికి చెందిన పెంటా వీర వెంకట రత్నాజీ 81,101/- అను వార్లకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాబడిన రూ 1,21,129/- విలువ గల చెక్కులను పంపిణీ చేసిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు...
# సొంతభవనం నిర్మించాలి- ఏఐఎస్ఎఫ్

**రాయదుర్గం డిసెంబర్ 23 సూర్య న్యూస్** ప్రభుత్వ జూనియర్ కళాశాల కు సొంతభవనం నిర్మించాలని జిల్లా కోశాధికారి పి ఆంజినేయులు పేర్కొన్నారు, హీరేహాళ్ మండలం జూనియర్ కళాశాల నిధులు కేటాయింపు కళాశాల నిర్మాణం పనులు ప్రారంభించాలని కోరారు, రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని తెలిపారు, టిడిపి ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు, ఏఐఎస్ఎఫ్ వివిధ రకాల ధర్నాలు నిరసనలు నిరాహార దీక్షలు ఉద్యమాలు చేసిన ప్రభుత్వానికి నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు, ఏ అధికారి కూడా కాళాశాలకు తనిఖీ చేయలేదంటూ మౌలిక సదుపాయాలు లేక విద్యార్థిని విద్యార్థులు తాగునీరు గదులు లేక మండలంలో నానా అవస్థలు పడుతున్న నాయకులు కానీ



అధికారులు కానీ కన్నెత్తి చూడడం లేదన్నారు, దాదాపు 100 నుంచి 150 మంది దాకా ఉన్న రెగ్యులర్ అధ్యాపకులు లేక పోవడంతో సక్రమమైన విద్యకు విద్యార్థులు దూరమవు తున్నారన్నారు, హీరేహాళ్ మండలం కర్ణాటక సరిహద్దుల్లో గల ప్రాంతం విద్యను బలాపితం చేయాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులకు ఉందన్నారు, ఇప్పటికైనా కళాశాల సమస్యలను వారి ఆశయాలను ఉన్నత స్థాయికి ఎదిగేలా చదువును అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గం అధ్యక్షుడు శశి కుమార్ ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిషేక్ రాజు పవన్ భాను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన
# ఎమ్మెల్యే సత్యానందరావు


**ఆత్రేయపురం డిశంబర్ 23సూర్య న్యూస్ :** నేషనల్ హైవే నుండి ముమ్మిడివరప్పాడు మీదుగా వెళ్లే రోడ్డు మరమ్మత్తులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,రాష్ట్ర



తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పరిశీలించారు. సంక్రాంతి పండగ నాటికి గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు మరమత్తుల పనులన్నీ పూర్తి చేసి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని సత్యానందరావు అన్నారు. అనంతరం రోడ్డు పనులపై ఆర్ ఎమ్ బి జె ఈ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.

## వరి మరియు మినుము విబిఎన్
# 8 పంట కోత ప్రయోగాలు

**తాళ్ళపూడి డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పోచవరం గ్రామంలో కొమ్మరాజు నాగేశ్వరరావు మరియు యండపల్లి నాగరాజు లకు చెందిన సర్వే నెంబర్లు



215/3, 239 లలో విత్తన మునకు సంబంధించిన పంట కోత ప్రయోగాలు కొవ్వూరు ఆర్డీఓ కార్యాలయపు ఉప గణాంక అధికారి పి.సోమరాజు ఆధ్వర్యం లో జరిగాయి సోమరాజు మాట్లాడుతూ సరే సరే దిగుబడి ఆరు బస్తాలు మినుము పండిందని అన్నారు ఏ.యస్. ఓ జోడాల మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో వరి పంటకు సంబంధించి 56 ప్రయోగాలు పూర్తయ్యాయని మినుముకు సంబంధించి ఆరు ప్రయోగాలు పూర్తయ్యాయని ఖరీఫ్ సీజన్ సంబంధించి అన్ని ప్రయోగాలు పూర్తయ్యాయి అని అన్నారు రైతులు మాట్లాడుతూ మినుపంట పాడైపోయిందని తక్కువ దిగుబడి వచ్చిందని రేటు ఎక్కువగా ఉంటే మాకు మేలు అని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులతోపాటు వ్యవసాయ నాయకులు ఈశ్వర్, సాయి భార్గవ్ పాల్గొన్నారు .

## ఘనంగా కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్
# వెల్ఫేర్ అసోసియేషన్ 62వ వసంతాల వేడుక

**ఏలూరు డిసెంబర్23 సూర్య న్యూస్** నగరంలో కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 62 వసంతాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ





వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, విజయవాడ జోన్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ఏర్పడి ఇంతకాలం నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అసోసియేషన్ సంబంధించి ఏ విధమైన సమస్యలు ఉన్నప్పటికీ తమకు తెలియజేస్తే వాటిని పరిక్షించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం శ్రీకృష్ణ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ రోషిని, డాక్టర్ కృష్ణ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారంటే పిఎంపి డాక్టర్ల కృషి అభివర్ణించలేనిది అన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ హాస్పిటల్ లో అందరికీ అందుబాటులో అత్యాధునిక పరిజ్ఞానంతో వైద్య పరికరాలతో సేవలు అందిస్తామని తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ రావు, ఏలూరు జిల్లా జనరల్ సెక్రెటరీ జయరాం లతోపాటు పలువురు జిల్లాకు చెందిన పి.ఎం.పి డాక్టర్లు హాజరయ్యారు.

# జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**జగ్గయ్యపేట డిసెంబర్23 సూర్యన్యూస్** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలవాల లక్ష్మి ఆధ్వర్యంలో సోమ వారం గణితావధాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అక్షయ మరియు నందినిలు గణితావధానం చేశారు.ఈ కార్యక్రమానికి ఎస్ జి ఎస్ కాలేజీ విశ్రాంత గణిత అధ్యాపకులు ఎస్ ఈశ్వరయ్య శెట్టి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు చేసిన గణితావధాన కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ ను కూడా తిలకించి విద్యార్థులను ప్రశంసించారు.ఈ కార్యక్రమం పాఠశాలలోని మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు బి కరుణాకర్ రెడ్డి, మురుకుట్ల హనుమంతరావు, భూక్యా కల్పన, మాళావతు రాజి పర్యవేక్షణలో జరిగింది.

# వినియోగదారుల అవగాహన సదస్సు

**రాయదుర్గం డిసెంబర్ 23 సూర్య న్యూస్** : కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా సదస్సును



ప్రారంభిస్తూ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ, కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగము, లీగల్ మెట్రాలజీ శాఖ మరియు రాయదుర్గం వినియోగదారుల సేవా రక్షణా సంస్థ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఈ యొక్క కార్యక్రమ మనీ, వినియోగదారుడు ఎన్ని విధాలుగా మోసపోతూ ఉంటాడో,వినియోగదారుడు ఎలాంటి చట్టాలని సంప్రదించాలన్న విషయాలను విద్యార్థిని విద్యార్థులు తెలుసుకోవాలని నారు, మోసపూరిత ప్రకటనలు పట్ల వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలన్నారు, కామర్స్ అధ్యాపకుడు పాండురంగ ప్రసంగిస్తూ దుకాణాల చెంత వినియోగదారుడే దేవుడు అన్న ప్రదర్శనలు కనిపిస్తాయని, అయితే వ్యాపారులు ఆ దేవున్నే మోసం చేస్తారని,వస్తువులు కొన్నప్పుడు వారంటీ కార్డులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, వినియోగదారుడు మోసాలకు గురి అయ్యే సందర్భాలను వివరించారు, వినియోగదారుల సంస్థ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు రాయదుర్గం కన్స్యూమర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ, ఎల్ఐసి బ్యాంకింగ్, రైల్వే విమానయానము ఇవన్నీ సేవల రంగంలోకి వస్తాయని వినియోగదారునికి ఏ ఇబ్బంది కలిగిన వినియోగదారుల చట్టాలను ఉపయోగించవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ, వినియోగదారుడు చైతన్యవంతుడుగా ఉంటే ఆర్థికంగా ఆరోగ్యంగా నష్టపోడని తెలిపారు, డివిజనల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ, మా ఫీల్డ్ విజిట్ లో ఎన్నో రకాల మోసాలను గమనిస్తూ ఉంటామని,కొంతమంది వ్యాపారులు ప్రభుత్వ నిర్ణయించిన ధాన్యం ధర కంటే ఎక్కువ ధర ఇస్తామని తూకాల్లో మోసం చేస్తూ ఉంటారని,వినియోగదారుడు తెలివైన వాడైతే వాటిని పసిగట్టి వారిని చట్టాలకు అప్పజెప్తాడని, వినియోగదారులు ఆచట్టాల పైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపన్యాసకుడు అయూబ్ ఖాన్. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి. నారాయణ, జి.కోదండరాములు అధ్యాపకులు పాలరాజ్, దేవదాస్, కామర్స్ అధ్యాపకులు పాండురంగ, లీలావతి కామర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి పోటీలలో హొళగుంద జిపఉ.పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**హొళగుంద డిసెంబర్ 23సూర్య న్యూస్:** జోనల్ స్థాయి పోటీలలో హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారని ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్




అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ నిర్వహించిన అన్యువల్ జోనల్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ లలో తమ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారన్నారు. జోనల్ లెవెల్ లో కబడ్డీ పోటీలలో బాలికల జట్టు విన్నర్స్ గాను బాలుర జట్టు రన్నర్స్ గా బాలికలు నిలిచారన్నారు. గెలుపొందిన జట్టులకు ట్రోఫీ మెడల్స్ మరియు ప్రతిభా సర్టిఫికెట్లను రోటరీ క్లబ్ అందించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని దీనిద్వారా మానసిక ఒత్తిడిని సైతం విద్యార్థులు దూరం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాతాచారి కమిటీ సభ్యులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కబ్జాలకు నిలయంగా మారుతున్న ర్యాలీ గ్రామం..!

### పంచాయతీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా..!

**ఆత్రేయపురం డిసెంబర్ 23 సూర్య న్యూస్ :** కబ్జాదారుల కబంధహ స్తాలలో చిక్కు కుంటున్న ర్యాలి గ్రామం . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో ఎక్కడ పంచాయతీ స్థలం కనిపిస్తే అక్కడ కబ్జాదారుడు ఎగబడుతున్నాడు. గ్రామంలో మెర్ల వీధికి వెళ్లే దారిలో ఉమ్మిడిశెట్టి బాబ్జి అనే భూ కబ్జాదారుడు పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి దౌర్జన్యా నికి తెగబడగా అప్పటి పంచాయతీ అధికారి కోర్టు ను ఆశ్రయించారు. నూతన ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆ కబ్జాదారుడికి నియోజవర్గ నాయకులు అండగా ఉండడంతో హద్దు అదుపు లేకుండా శాశ్వత కట్టడం నిర్మించడంతో ఈ విషయం తెలిసిన పంచాయతీ అధికారి దానిని నిలుపుదల చేయాలని హెచ్చరించారు. ఈ విషయమై పై పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు మంగం లక్ష్మణరావు మాట్లాడుతూ ర్యాలి గ్రామంలో కబ్జాల పరంపరం కొనసాగితే



ర్యాలి మనుగడ కే ప్రమాదం అన్ని అన్నారు. గతంలో భూ ములు ఆక్రమణకు గురవడంతో ర్యాలి గ్రామానికి ప్రాజెక్టులు వచ్చినా సరైన భూమి సదుపాయాలు లేక పక్క గ్రామానికి ఆ ప్రాజెక్టును మళ్లించున్నారు. గతంలో పవర్ ప్రాజెక్ట్ 33 కె ర్యాలి గ్రామానికి రావలసిన ప్రాజెక్ట్ గ్రామపంచాయతీ స్థలము లేక అంకంపాలెం గ్రామానికి వెళ్లిన పరిస్థితి అంతే కాక గ్రామ ప్రజలందరికీ సురక్షితమైన గోదావరి జలాలు అందించాలని 80 లక్షల వ్యయంతో జల జీవన్ ప్రాజెక్ట్ కు ప్రయత్నాలు చేసిన గ్రామంలో కనీసం మూడు సెంట్లు స్థలం లేని పరిస్థితిలో ర్యాలి గ్రామం ఉందంటే సిగ్గుతో తలచుకునే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఎవరో వస్తారు ఏదో చేస్తారంటే మన ర్యాలి గ్రామం ఇంకా వెనకకు వెళ్లే పరిస్థితి తప్ప ముందుకు వెళ్లే పరిస్థితి ఉండదని ఇప్పటికైనా ప్రజలు గమనించి అక్రమ కబ్జాదారులకు అడ్డుకట్ట చేయాల్సిందే నని పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు మంగం లక్ష్మణరావు అన్నారు.